# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26, మే 2024 16 పేజీలు


## కొండగట్టు అంజన్న జయంతికి పట్టు వస్త్రాల తయారీ ప్రారంభం



2లో...

మల్యాల, ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో 30 నుండి జూన్ 1 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం కార్యదర్శి జయరాజ్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి చేనేత పట్టు వస్త్రాలను సమర్పించేందుకు గాను శనివారం కొండగట్టులోని హరిత హోటల్లో మగ్గం పై చేనేత వస్త్ర తయారీని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు.

# ఈదురు గాలి బీభత్సానికి ఆగమాగం





2లో..

గాలి బీభత్సానికి ఎగిరి పోయిన ఇళ్ళపైకప్పులు, కూలిన చెట్లు

ఆదుకోవాలని బాధితులు వేడుకోలు


తంగళ్ళపల్లి, ప్రభాతవార్త: తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా సాయంత్రం ఒక్కసారిగా భారీ ఈదురు గాలులు వీయడంతో ప్రజలు భయాందోళనకు లోనయ్యారు. ఈదురు గాలులకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చక్రాల నాగరాజుకు చెందిన ఇంటి రేకుల పైకప్పు గాలి వాన బీభత్సవానికి ఇంటో కుటుంబ సభ్యులు ఉండగానే ఒక్కసారిగా రేకుల పైకప్పు లేచి సుమారు 100 మీటర్ల దూరంలో విద్యుత్ స్తంభానికి తాకి ఓ ఇంటిపై పడింది. ఈ సంఘటన జరిగిన సమయంలో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.



# మామూలు మత్తులో ఎక్సైజ్ శాఖ..!

మందుబాబుల జేబుకు తూట్లు

పత్తా లేని ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు



2లో..

పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వైన్స్ నిర్వహకులతో పెద్దపల్లి ఎక్సైజ్ కార్యాలయం కుమ్మక్కయిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైన్స్‌లలోని పర్మిట్ రూంలలో ఎలాంటి సిట్టింగ్‌లకూ ప్రభుత్వం నుంచి అనుమతులు లేనప్పటికీ స్థానికంగా ఉన్న వైన్స్ నిర్వహకులు దర్జాగా బార్‌లను తలపించే విధంగా టేబుల్స్, చైర్లు వేసి అక్రమ సిట్టింగ్‌లను కొనసాగిస్తున్నప్పటికీ స్థానిక ఎక్సైజ్ అధికారుల నుంచి ఎలాంటి చర్యలూ లేకపోవడంతో ఇది తేటతెల్లమవుతుంది.





2లో..

## లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దు

విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

పదిలో ప్రైవేటుకు ధీటుగా మంచి ఫలితాలు వచ్చాయ్

కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: విద్యార్థులు లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించొద్దని, అహర్నిశలు శ్రమించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం



గన్ పౌడర్ ఫ్యాక్టరీలో ప్రమాదం

17 మంది దుర్మరణం.. పలువురికి గాయాలు

2లో..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బెమెతార జిల్లా బెర్లా బ్లాక్ లోని బోర్సీ గ్రామంలో ఉన్న గన్ పౌడర్ తయారీ పరిశ్రమలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 17 మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పలువురు కార్మికులు తీవ్రంగా గాయపడగా వారిని ఆసుపత్రులకు హుటాహుటినా తరలించారు.

# లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దు

మొదటి పేజి తరువాయి..







ఎంత కష్టం వచ్చినా వెనుకడుగు మాత్రం వేయవద్దని, ముందుకే సాగాలని సూచించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ బొమ్మకల్ బైపాస్ రోడ్‌లోని కన్వెన్షన్ హాల్‌లో వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంప వజ్రమ్మ మూడవ విద్యా పురస్కార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. 10 జీపీఏ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఒక్కొక్కరికీ మూడు వేల నగదు, గోల్డ్ మెడల్‌ను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ ప్రోత్సహించాలని, తద్వారా వారు మంచి ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులో పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించారని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 88 ప్రైవేటు పాటవాలల్లో 100 శాతం ఫలితాలు వస్తే, 84 ప్రభుత్వ పాఠశాలల్లో 100శాతం ఫలితాలు సాధించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. వారు తలుచుకుంటే ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కంటే ముందుంటారని పేర్కొన్నారు. పదో తరగతిలో మార్కులు ఎక్కువగా వచ్చాయని ఇంటర్లో చదవకుండా ఉండొద్దని సూచించారు. చదువుల్లో ఫస్ట్ ఉండాలని, గమ్యస్థానం చేరుకునే వరకు కష్టపడుతూనే ఉండాలని పేర్కొన్నారు. పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో ముందుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 జీపీఏ సాధించిన 120 విద్యార్థులకు ఒక్కొక్కరికీ మూడు వేల చొప్పున నగదు బహుమతి, గోల్డ్ మెడల్‌ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ అందజేశారు. అలాగే ఆయా పాఠశాలల హెచ్ఎంలను ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌ను వెంకట్ ఫౌండేషన్ ప్రతినిధులు సత్కరించారు. ఈ సమావేశంలో సివిల్స్ ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన, వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, వైస్ ప్రెసిడెంట్ జయ రాములు, సెక్రటరీ సతీష్ కుమార్, నాగరాజు, వెంకట్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

మొదటి పేజి తరువాయి..



ఒక్కసారిగా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించడంతో బిల్డింగ్ మొత్తం కుప్పకూలిపోయింది. ఆ సమయంలో ఆ కంపెనీలో పని చేస్తున్న కార్మికులంతా భవనాల శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఫ్యాక్టరీలో పేలుడు శబ్ధం వినిపించగానే చుట్టూ పక్కల ప్రాంతాలలోని ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందోనని భయంతో ప్రజలు ఇండ్ల నుండి బయటకు పరుగులు తీశారు. సంఘటన వివరాలను స్థానిక ప్రజలు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించడంతో హుటాహుటినా సంఘటన స్థలానికి స్థానిక పోలీస్ బలగాలు, అగ్నిమాపక సిబ్బంది చేరుకోని స్థానిక ప్రజలతో కలిసి సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అప్పటికే శిథిలాల కింద నలిగి పోయిన 17 మంది మృతదేహాలను పోలీసులు బయటకు తీసి పోస్టుమార్టంకు తరలించారు. గాయపడిన పలువురి కార్మికులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని, మృతి చెందిన కుటుంబాలకు 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మృతుల కుటుంబాలు డిమాండ్ చేస్తున్నాయి. జరిగిన సంఘటన పై సిట్టింగ్ జడ్జీ చే న్యాయ విచారణ జరిపించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ సంఘటన బోర్సీ గ్రామంలో విషాదఛాయాలు నెలకొన్నాయి.





# ఈదురు గాలి బీభత్సానికి ఆగమాగం

మొదటి పేజి తరువాయి...



మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చింతచెట్లు ఈదురు గాలులకు కూలి పర్వతాల గట్టవ్వ ఇంటిపై పడటంతో పాక్షికంగా ఇల్లు దెబ్బతింది. కస్బెకట్కూర్‌లో భారీ ఈదురుగాలులకు గ్రామానికి చెందిన గున్నాల గంగవ్వకు చెందిన రేకుల ఇంటి పైకప్పుడు ఎగిరిపోయి నిరాశ్రయురాలయ్యింది. బస్వాపూర్, నేరెళ్ల రోడ్డులో భారీ ఈదురు గాలులకు రోడ్డుపై చెట్టు నెలకొరిగింది. అలాగే మండేపల్లి, గండిలచ్చపేట, అంకిరెడ్డిపల్లె, ఇందిరమ్మ కాలనీ, జిల్లెల్ల గ్రామాల్లో భారీ ఈదురుగాలులకు భారీ నష్టం వాటిల్లింది. కొన్ని చోట్ల విద్యుత్ తీగలు తెగిపడగా, విద్యుత్ తీగల మరమ్మత్తులను సెస్ అధికారులు చేపట్టారు. గాలి బీభత్సానికి నిరాశ్రయులైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మామూళ్ల మత్తులో జోగుతున్న

# ఎక్సైజ్ శాఖ?

మొదటి పేజి తరువాయి..






వైన్స్ నిర్వహకుల నుంచి స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి పెద్ద ఎత్తున మామూళ్లు అందడంతోనే వైన్స్ నిర్వహకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దీంతో జిల్లా కేంద్రంలోని మొత్తం 11 వైన్ షాపుల నిర్వహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అక్రమ సిట్టింగ్‌లను కొనసాగిస్తున్నట్లు సమాచారం. బార్లను మైమరిపించే విధంగా వివిధ రకాల వంటకాలతో మద్యం ప్రియులను ఆకట్టుకుంటున్నారు. ఫిష్, చికెన్, బోటి, తలకాయ, కోడిగుడ్ల వంటి పలు రకాల వంటకాలను మద్యం ప్రియులకు అధిక ధరలకు విక్రయిస్తూ వారి జేబులను గుల్ల చేస్తున్నారు. అంతేగాకుండా వైన్స్ షాపుల్లో విచ్చలవిడగా ప్లాస్టిక్ గ్లాసులను సైతం వినియోగిస్తున్నారు. ఒక్కో ప్లాస్టిక్ గ్లాస్‌కు 4 నుంచి 5 రూపాయల చొప్పున, అదేవిధంగా మినరల్ వాటర్ బాటిల్‌పై 5 నుంచి 10 రూపాయల చొప్పున అధికంగా వసూళ్లు చేస్తున్నారు. వీటి నుంచి వచ్చే ఆదాయాన్నే వివిధ శాఖల అధికారులకు నెల నెలా మామూళ్ల రూపంలో ముట్టజెప్తున్నట్లు తెలుస్తోంది. మామూళ్లు అందడంతోనే ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించడం లేదనే చర్చ జరుగుతోంది. దీంతో వైన్స్ నిర్వహకుల వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. అక్రమ సిట్టింగ్‌లపై పలు మార్లు వార్త దినపత్రికలో ప్రచురించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తుతో తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్నారే తప్ప పూర్తి స్థాయిలో అక్రమ సిట్టింగ్‌లను అరికట్టడంలో విఫలమవుతున్నారు. దీంతో వైన్స్ నిర్వహకుల పట్ల, ఎక్సైజ్ శాఖ పని తీరు పట్ల జిల్లా ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించిన అక్రమ సిట్టింగ్‌లను పూర్తి స్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# కొండగట్టు అంజన్న జయంతికి పట్టు వస్త్రాల తయారీ ప్రారంభం

మొదటి పేజి తరువాయి..



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ప్రత్యేక పథకాలను రూపొందిస్తుందని అన్నారు. జయంతికి వస్త్ర తయారీని కొండగట్టులోనే మగ్గంతో తయారు చేసే కార్యక్రమం అభినందనీయమని అన్నారు.

# లంకె బిందెల పేర లక్షలు దోచిన ముగ్గురు కేటుగాళ్ల అరెస్ట్

**అరెస్ట్ వివరాలను వెల్లడించిన వేములవాడ సిఐ వీరప్రసాద్**

**దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిష్యులను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సిఐ సూచన**

వేములవాడ, ప్రభాతవార్త.

అమ్మగారి ఇంటోల లంకె బిందెలు ఉన్నాయని నమ్మబలికి అమాయక మహిళను మోసగించిన ముగ్గురు కేటుగాళ్లను వేములవాడ పోలీసులు అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. శనివారం వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అరెస్ట్ వివరాలను వెల్లడించారు. అమాయక మహిళను మోసగించిన మహిపాల్, అబ్రహం, ఎల్లయ్యలను అరెస్ట్ చేసినట్లు రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్కపల్లి గ్రామానికి చెందిన సింగారపు అంజవ్వ అనే మహిళ గత ఏడాదిన్నరగా అనారోగ్యంతో బాధ పడుతూ ఈ విషయాన్ని తన సమీప బంధువు ఎల్లయ్య దృష్టికి తీసుకెళ్లింది. దీంతో ఎల్లయ్య వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరిలో మహిపాల్ అనే ఒక పూజారి ఉన్నాడని, అతని దగ్గరికి వెళ్లి నాటు వైద్యం చేయించుకుంటే నీకున్న రోగం నయమవుతుందని అంజవ్వను నమ్మబలికి మహిపాల్ దగ్గరికి తీసుకెళాడు. ఈ క్రమంలో వైద్యం కొరకు నిత్యం మహిపాల్ దగ్గరికి వెళ్తూ, వస్తున్న హన్మవ్వ తనకున్న అన్ని సమస్యలతో పాటు వ్యక్తిగత విషయాలను సైతం పంచుకుంది. ఇక ఇదే అదునుగా భావించిన మహిపాల్ అంజవ్వ జాతకం చూసి తన తల్లిగారి ఇల్లైన కోనాయపల్లిలో లంకె బిందెలు ఉన్నాయని, వాటిని తవ్వి తీస్తే పెద్ద ఎత్తున బంగారం లభిస్తుందని, వాటిని తవ్వి తీసేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని నమ్మబలికాడు. ఇది నిజమని నమ్మిన అంజవ్వ విడతల వారిగా మహిపాల్‌కు డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది. ఇలా సుమారు 20లక్షల రూపాయల వరకు మహిపాల్‌కు అప్పజెప్పింది. ఇదే సమయంలో మహిపాల్, అంజవ్వల వ్యవహార శైలిని గమనించిన సుద్దాలకు చెందిన అబ్రహం అనే వ్యక్తి కొంత కాలం తర్వాత వీరిరువురిని సంప్రదించి లంకె బిందెల్లో నుంచి తీసిన బంగారం కడిగేందుకు తాను సహకరిస్తానని చెప్పి వారితో జతకట్టాడు. అబ్రహం మాటలు నమ్మిన అంజవ్వ 10లక్షల రూపాయల వరకు అప్పజెప్పింది. ఇలా మొత్తం 30లక్షల రూపాయలు ఇద్దరికి అప్ప జెప్పింది. అయితే రోజులు గడుస్తున్న మహిపాల్, అబ్రహంలు చెప్పిన విధంగా జరగకపోవడం, ఇచ్చిన డబ్బుల విషయంలో వారు ఇద్దరు స్పందించకపోవడంతో ఇక మోసపోయానని గ్రహించిన అంజవ్వ చేసేదేమీ లేక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అంజవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, ఈ క్రమంలో మహిపాల్, అబ్రహం, ఎల్లయ్యలను చాకచక్యంగా పట్టుకొని కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపించామని తెలిపారు. మాయక ప్రజలను ఆసరాగా చేసుకొని ఈ మధ్య కాలంలో కొంత మంది సాధారణ వ్యక్తులే సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బాబాలు, పూజారులు, జ్యోతిష్యం చెబుతాం అనుకుంటూ వచ్చి ప్రజలను బురిడి కొట్టించి, అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని, మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని అన్నారు. అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వారి వల్ల మోసోయిన వారు ఇంకా ఎవరైనా ఉంటే నిర్భయంగా వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని అన్నారు.



# గుండెపోటుతో కుప్పకూలిన మహిళ

**– ప్రాణం పోసిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్**

**– సిపిఆర్ చేసి ప్రాణం కాపాడిన కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల బ్యూరో, మే 25, ప్రభాతవార్త :** తండ్రి చనిపోయాడనే వార్త విని ఓ మహిళ అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. దీంతో కుటుంబ సభ్యులు అరుపులు, రోదనలు వినిపించడంతో పక్కనే ఉన్న ఓ కానిస్టేబుల్ అక్కడకు వెళ్ళి కిందపడిపోయిన మహిళకు వెంటనే సిపిఆర్ చేయడం ప్రారంబించాడు. సకాలంలో సిపిఆర్ చేయడంతో ఆ మహిళ గుండె కొట్టుకోవడం ప్రారంబించిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సిరిసిల్ల పట్టణం గాందీనగర్‌కు చెందిన చిలగాని అనూహ్య అనే మహిళ తండ్రి మరణవార్త విని కుప్పకూలిపోయింది. అనూహ్య కిందపడిపోయి చలనం లేకుండ ఉండడంతో కుటుంబ సభ్యులు కేకలు వేయడం ఏడవడం వినపడడంతో పక్కనే రోడ్డుపై ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్ అక్కడకు వెళ్ళి సిపిఆర్ చేశాడు. తంగళపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ పని చేస్తున్నాడు. కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆలస్యం చేయకుండ సిపిఆర్ ప్రారంబించడంతో అనూహ్య గుండె కొట్టుకోవడం ప్రారంబించింది. ఆమెకు గుండెపోటు వచ్చినట్లు గ్రహించిన కానిస్టేబుల్ సిపిఆర్ చేయడంతో మహిళ ప్రాణాలు దక్కాయి. మహిళ గుండె కొట్టుకోవడం ప్రారంబించడంతో వెంటనే తారకరామ ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయిస్తున్నారు. కానిస్టేబుల్ చాకచక్యంతో ఆమె ప్రాణాలతో బయట పడడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. సిపిఆర్ చేసిన మహిళ ప్రాణం కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అభినందించారు. కానిస్టేబుల్‌కు మహిళ కుటుంబ సభ్యులు, స్థానికులు కూడ కృతజ్ఞతలు తెలిపారు.

## తాటిచెట్టు పై నుండి కింద పడ్డ గీత కార్మికుడు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన మ్యాడగోని మొగిళి గౌడ్ జీవనోపాధి కోసం యాధావిధిగా ప్రతిరోజు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా మొగిళి ది కాలు విరిగింది. గమనించిన గీత కార్మికులు మెరుగైన చికిత్స నిమత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితునికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు గట్టు మహేష్ గౌడ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మ్యాడగోని మల్లేష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:

ఇటీవల ప్రమాదవశాత్తు పిడుగు పడి మృతి చెందిన షాత్రాజ్ పల్లికి చెందిన కంబాల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. అలాగే బాలనగర్ కు చెందిన తుమ్మ అన్నమ్మ కుటుంబ సభ్యులను శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## కేశోరాంలో గాలి వాన బీభత్సం

**-- కూలిన నివాసాలు... రంగంలోకి యూనియన్ నాయకులు**

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని బసంత్ నగర్ కేశోరం సిమెంట్ కంపెనీ కాలనీలో శుక్రవారం సాయంత్రం వచ్చిన గాలివాన బీభత్సవాన్ని సృష్టించింది. అరగంట పాటు వీచిన భారీ గాలులు తీవ్ర నష్టాన్ని చేకూర్చింది. వర్కర్స్ కాలనీలో పెద్ద నష్టాన్ని చేకూర్చింది. నివాసాల ముందు ఉన్న పెద్ద పెద్ద చెట్లు కూకటి వేర్లతో సహా క్వాటర్ల పైన పడడంతో కార్మికుల ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న షెడ్లు ఎక్కడికక్కడ కూలిపోయాయి. రేకులన్ని పగిలిపోయి నష్టాన్ని చేసింది. దీంతో శనివారం ఉదయమే యూనియన్ నాయకులు బయ్యపు మనోహర్ రెడ్డి, దాడి మహేష్, పరిషవేణి శ్రీనివాస్, పోతుల ప్రసాద్, కటకం రమేష్, నగునూరి రమేష్ తదితరులు కాలనీలో పర్యటించి కార్మికుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన నష్టాన్ని చూసి విచారం వ్యక్తం చేశారు. యాజమాన్యం కూడా జరిగిన నష్టం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సహాయ చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గోవింద రావు ఆదేశాల మేరకు సివిల్ డిపార్ట్‌మెంట్ కు చెందిన భరత్, సెక్యూరిటి ఏఎస్ఓ రవీందర్ రెడ్డి సహాయ చర్యలకు నడుం బిగించారు. జెసిబి తెప్పించి సహాయ చర్యలను చేపట్టారు. అలాగే గార్డెన్ డిపార్ట్‌మెంట్ కు చెందిన సిబ్బందితో చెట్ల కొమ్మల తొలగింపు చేపట్టారు. సహాయ చర్యలు పూర్తయ్యే వరకు యూనియన్ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, దాడి మహేష్, పర్శవేణి శ్రీనివాస్ తదితరులు కాలనీలోనే ఉండి పనులు పర్యవేక్షించారు.



# నేరాలు-దారుణాలు

## పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

ఇల్లంతకుంట, మే 25, ప్రభాతవార్త :

ఇల్లంతకుంట మండలంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను ఇల్లంతకుంట ఎస్సై ఎల్‌రాజుగౌడ్ శనివారం రోజున అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. నలుగురిలో ముగ్గురు వ్యక్తులు ఇల్లంతకుంట మండలానికి సంబంధించిన వారు కాగా ఒకరు వేరే మండలమునకు సంబంధించిన వ్యక్తిగా తెలిసింది. నిందితులను అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధి కూలి మృతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో ఉపాధి కూలి జొన్న గడ్డల మంగ (48) శనివారం ఉపాధి పని వద్ద మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారీగా ఉపాధి పని కోసం చెరువు వద్దకు వెళ్లగా ఆకస్మాత్తుగా కుప్పకూలి కింద పడినట్లు తెలిపారు. వెంటనే అంబులెన్స్‌కు సమాచారం అందించగా, అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తరలించే లోపే మరణించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త దేవేందర్, కుమారుడు మనోజ్, కూతురు ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పోరేషన్,ఎల్‌యండీ పోలీస్ స్టేషన్ పరిధలోని అల్గునూర్ శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చొప్పదండి మండలం నగునూర్ గ్రామానికి చెందిన ఉద్దేర్ల రాయనర్సు(50) మృతి చెందాడు.ఎల్‌యండీ ఎస్సై చేరాలు తెలిపిన వివరాల ప్రకారం..నగునూర్ గ్రామానికి చెందిన గాండ్ల హరీష్‌కుమార్ శ/క్రవారం రాత్రి10:30 గంటలకు రాయనర్సు ఇంటికి వెళ్ళాడు.తిమ్మాపూర్‌లోని తన అత్తగారి ఇంటి వద్ద పని ఉందని తీసుకెళ్లడు.కారులో ఇద్దరు తిమ్మాపూర్ బయల్దేరారు.అల్గునూర్ శివారులోని టోల్‌గేట్ హోటల్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న లారీని తప్పించబోయి హరీష్‌కుమార్ ఒక్కసారిగా బ్రేక్‌వేయడంతో కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన ఉన్న సిమెంట్ గోడను ఢీకొట్టింది ఈ ఘటనలో కారులో ఎడమవైపున కూర్చున్న రాయనర్సు తీవ్రంగా గాయపడి అక్కడిక్కడే మృతి చెందాడు.కారు నడుపుతున్న హరీష్‌కు గాయాలయ్యాయి.రాత్రి 11:30 గంటలకు హరీష్ రాయనర్సు కుమారుడు సంపత్‌కు ఫోన్ చేసి విషయం తెలిపాడు.దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటినఘటన స్థలానికి చేరుకున్నారు.పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటన స్ధతాన్ని పరిశీలించి మృతదేహన్ని కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు.సంపత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు...

**ఎల్ యం డి ఎస్సై చేరాలు.**

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్ యం డి ఎస్సై బి చేరాలు అన్నారు. శనివారం మండలంలోని అలుగునూర్‌లో గల శ్రీరామ రైతు డిపో,సీఎస్‌సీ విత్తన,ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారితో పాటు ఎల్ యం డి ఎస్సై చేరాలు సంయుక్తంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ,స్టాక్ నిల్వలను పరిశీలించారు.ప్రతి కొనుగోలుదారుడికి కొనుగోలు రశీదును తప్పకుండా ఇవ్వాలని సూచించారు.నాణ్యమైన విత్తనాలు,ఎరువులు మాత్రమే అందించాలని ఆదేశించారు.అనుమతిలేని విత్తనాలు,ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..



## గంజాయి కేసులో ఇద్దరి అరెస్ట్

రాయికల్, ప్రభాతవార్త:



రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 23వ తేదీన అక్రమంగా 6 కిలోల గంజాయి తరలిస్తున్న నలుగురు నింధితులను పట్టుకొని వారిని జైలుకి పంపడం జరిగిందని సీఐ ఆరీఫ్ అలీఖాన్ తెలిపారు. గతంలో వారి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి, ఇతరులకు కొంత లాభానికి అమ్ముతున్న కోరుట్ల పట్టణానికి చంఎదిన మానాల అక్షిత్ (21), మల్లాపూర్ మండల వేంపల్లి గ్రామానికి చెందిన మెండే నివేద్ (19)లను శనివారం జగిత్యాల రూరలన సీఐ ఆరిఫ్అలీ ఖాన్ అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్‌లు జప్తు చేసి, నింధితులను కోర్టులో హాజరు పరచినట్లు సీఐ పేర్కొన్నారు.

## ఆమెరికా పర్యాటనలో పొన్నం ప్రభాకర్‌కు తేనేటి విందు

కథలాపూర్, ప్రభాతవార్త:



తెలంగాణ బీసీ వెల్ఫేర్, రవాణ శాఖ మత్యులు పొన్నం ప్రభాకర్ ఆమెరికా పర్యాటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పూదరి రామ్ గౌడ్ బాబాయి పూదరి రాజేశ్వర్ గౌడబ్ డల్లాస్‌లోని నివాసంలో కుటుంబ సమేతంగా తేనేటి విందుకు హాజరై అక్కడ పరిస్థితులపై చర్చించడం జరిగింది. పూదరి రామ్ గౌడ్ కుమారుడు పూదరి నిఖిలేష్ గౌడ్, మారపెల్లి రమేష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

## విదేశీ పర్యాటన ముగించుకున్న ఆది శ్రీనివాస్

కథలాపూర్, ప్రభాతవార్త:



విజయవంతంగా విదేశీ పర్యాటన ముగించుకొని వచ్చిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కథలాపూర్ మండల నాయకులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గల్ఫ్‌లోని వేములవాడ నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకున్నానని వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎలక్షన్ సమయంలో గల్ఫ్‌లో ఉండి పరోక్షంగా పని చేసినా సోదరులకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు వెలిచాల సత్యనారాయణ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోళ్లలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

### -కాటారం మండల వ్యవసాయాధికారి గిరి రామకృష్ణ

కాటారం, మే 25, ప్రభాతవార్త

విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాటారం మండల వ్యవసాయా ధికారి గిరి రామకృష్ణ అన్నారు. లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. విత్తన ప్యాకెట్ మరియు బిల్లును పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు.

## మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

### -టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్



మహబూబాబాద్,మే25,ప్రభాతవార్త

ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని 14,15,16వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి సామాజిక వర్గానికి చెందిన మల్లన్న తెలంగాణ ఉద్యమంలో అనేక సేవలందించారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అక్రమ కేసులు పెడితే జైలుకూడా వెళ్లాడని అన్ని తట్టుకొని నిలబడ్డాడన్నారు. అతని పోరాట పటిమను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిందన్నారు. నిరంతరం నిరుద్యోగుల సమస్యలపై గళమెత్తే మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించి చట్టసభల్లోకి పంపిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, నాయకులు రామచంద్రు, బోడ రాము, భూక్య హరి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాగొంతుక సుప్రీం కోర్టు న్యాయవాది శేషగిరిరావుగౌడ్‌ను గెలిపించాలి



నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ప్రజాగొంతుక లాంటి సుప్రీం కోర్టు న్యాయవాది ఈద శేషగిరిరావుగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేషగిరిరావుగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి, మహేశ్వరం లక్నెపల్లి, గురిజాల గ్రామంలో శనివారం మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగం పట్టభద్రులకు కల్పించిన హక్కులు, సంక్షేమ అభివృద్ధి ఫలాలు పొందాలంటే చట్ట సభలో నిలదీసే సత్తా గల విద్యావేత్త శేషగిరిరావుగౌడ్ మాత్రమే అన్నారు. ఉన్నత విద్యావంతుడైన అభ్యర్థిని చట్టసభకు పంపించినప్పుడే న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లుగౌడ్, మండల కమిటీ ఉపాధ్యక్షులు గొడిశాల అశోక్‌గౌడ్, గుండెబోయిన కిరణ్‌సాగర్‌గౌడ్, లక్నెపల్లి గౌడ సంఘం అధ్యక్షులు మర్ధ సురేష్‌గౌడ్, పరాచికపు రంపేష్, దార దిలీప్, గన్న రాజేష్, ఐలోని, ప్రశాంత్, ఆరెపల్లి సాయికుమార్, సూత్రపు కళ్యాణ్, ఎమ్ము కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో కించపరిచేలా పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు

చెన్నారావుపేట, మే 25, ప్రభాతవార్త

సోషల్‌మీడియాలో ఒకరిపై కించపరిచేలా పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. మండలంలోని చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండా గ్రామానికి చెందిన సుమాన్ అనే వ్యక్తి ఇటీవలే సోషల్‌మీడియాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధిపై వ్యతిరేకంగా కించపరిచేలా పోస్టులు పెట్టాడని ఇందుకు వారిచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇలానే సోషల్‌మీడియా ఎలాంటి ఆధారాలు లేకుండా కించపరిచేలా వ్యతిరేకంగా పోస్టులు పెట్టడం చట్టరిత్యా నేరమన్నారు. వ్యక్తుల స్వేచ్ఛను బంగం కలిగించకూడదన్నారు. అలాంటి వాటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించడం మంచిది కాదన్నారు. ఇందుకు బాధ్యులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కోరుట్ల వార్త

## ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్సీ సంజయ్‌కుమార్ ప్రచారం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లా పరిధిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా తూర్పు వరంగల్‌లోని ఖిలా వరంగల్ 35వ డివిజన్‌లో పద్మశాలి సేవా సంఘంలో ముఖ్య కార్యకర్తలు,పట్టభద్రులతో సమావేశంలో పాల్గొని వారికి దిశానిర్దేశంకి మద్దతుగా ఓటు వేయాలని,ఇతర పట్టభద్రులతో ఓటు వేయించి రాకేష్‌రెడ్డి గెలుపుకోసం కృషి చేయాలని కోరిన ఎన్నికల ఇంచార్జీ జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. 35 డివిజన్ కార్పొరేటర్ ప్రవీణ్,ఇంచార్జీలు పాలేపు రాజేంద్ర ప్రసాద్,దావ సురేష్, నాయకులు నగేష్,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని పైడిమడుగు గ్రామంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి దొంగతనంకు పాల్పడారు.పొలిసుల సమాచరం మేరకు కల్లేడ దేవయ్య కుటుంబ సభ్యులు శుక్రవారం రాత్రి ఊరిలోనే బంధువుల ఇంటికి శుభకార్యనికి వెల్లగా ఇంటికి తాళం వేసింది గమనించిన దొంగలు ఇంట్లోకి చోరబడి ఐదు తులాల బంగారం,ఐదువేల నగదు ఎత్తుకెల్లినట్లు పొలిసులు తెలిపారు.సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీంతో విచారణ చేపట్టిన పొలిసులు

## నకిలీ విత్తనాల నిర్మూలన పై డీలర్లకు అవగాహణ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని నాగులపేట ,యూసుఫ్‌నగర్. పైడిమడుగు ,మోహన్‌రావుపేట, గ్రామలలో నకిలీ విత్తనాలు నిర్మూలన పై వ్యవసాయ అధికారులు అవగాహణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించి లైసెన్స్ ఉన్న విత్తన డీలర్‌ల వద్ద కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలన్నారు. రాత్రిపూట అక్రమంగా అమ్మే విత్తనాలను కొనుగోలు చేయదన్నారు.డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలను రైతులకు అమ్మలని అదేశించారు. అక్రమంగా లూజు విత్తనాలు,నాణ్యతలేని విత్తనాలను అమ్మితే కఠన చర్యలు తీసుకుంటామన్నారు.రైతులకు పూర్తి వివరాలతో కూడిన రసీదులను రైతులకు ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగమణి,ఎఈఓలు నరేష్,మమత,సంధ్య,రాఘవేంద్ర,డీలర్లు, రైతులు పాల్గొన్నారు.



# క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించి వారిలో దాగివున్న ప్రతిభను గుర్తించి,సామాగ్రి అందజేసి,బిబికె క్రికెట్ టోర్నమెంట్ పేరిట క్రికెట్,వాలీబాల్,కబడ్డీ ముగ్గుల పోటీలు నిర్వహించి క్రీడాకారులకు ట్రోఫీలను అందజేయడం పాత్రికేయుడైన బొమ్మెన కుమార్ అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సతీమణి కాంత కుమారి అన్నారు.మండలంలోని బీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహించినటువంటి బీమ్‌రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ క్రికెట్ వాలీబాల్ మహిళలకు కబడ్డీ,ముగ్గుల పోటీలు నిర్వహించగా కాంత కుమారి చేతుల మీదుగా దమ్మన్నపేట,లక్ష్మిపూర్,బీమ్‌రాజ్‌పల్లి విజేతలకు ట్రోఫిలను అందజేశారు.ఎస్ఎస్‌సిలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ యువత క్రీడలకు దూరం



అవుతున్నారని,మరోవైపు క్రీడాకారులను ప్రోత్సహించి,గెలుపొందిన విజేతలకు నా చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం సంతోషమన్నారు.రాష్ట్ర,జాతీయ క్రీడా పోటీల్లో రాణించి,గ్రామానికి ,జిల్లాకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు.బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తాండ్ర సురేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మధ్య తరగతి కుటుంబంలో జన్మించి పాత్రికేయుడిగా మంచి పేరు సంపాదించుకొని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ బహుమతులను ప్రదానంచేయడం అభినందించదగ్గ విషయం అన్నారు.అనంతరం బొమ్మెన కుమార్‌కు క్రీడాకారులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.కాంత కుమారిని బొమ్మెన కుమార్ ఘనంగా సన్మానించారు.లీడ్ ఇండియా రాష్ట్ర శిక్షణ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాసచారి,గొల్లపల్లి మండల లీడ్ ఇండియాసమన్వయ కర్త జక్కుల తిరుపతిరావు,బిబికె కార్యక్రమ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రేవెల్ల సుజాతలింగయ్య, కాంగ్రెస్‌నాయకులు పురంశెట్టి వెంకటేశం, తాడూరి సత్యనారాయణ,కిష్టంపేట రమేష్‌రెడ్డి,పల్లెర్ల వీరేశం,కంది స్వామి,బొమ్మెన నరేంధర్, డీలర్ రాజురెడ్డి,చిర్ర దిలీప్,తడగొండ విజయ్, బొమ్మెన వెంకటేశం,సింగారపు లచ్చయ్య, మహేష్,ఆర్ఆర్ డిజిటల్ రమేష్,సామాల ప్రసాద్,చింతల రవీంధర్,గడప రవి,గౌతంరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కుమారుడి పుట్టిన రోజు సందర్బంగా రక్తదానం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



కుమారుడి పుట్టిన రోజు సందర్బంగా రక్తదానం చేసిన తండ్రి.గొల్లపల్లి మండలం బిబిరాజ్‌పల్లి గ్రామానికి చెందిన తిప్పనవేని రాజుకుమార్ యాదవ్,కుమారుడు మోక్షిత్ యాదవ్ శనివారం పుట్టిన రోజు సందర్బంగా బ్లడ్‌బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు.రాజ్‌కుమార్ పుట్టిన రోజు ప్రతి సంవత్సరం రక్తదానం చేయడంచాలా ఆనందంగా ఉందని అన్నారు.రక్తదానం వల్ల ఇంకొకరి ప్రాణాలు కాపాడిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు. అనంతరం బ్లడ్ బ్యాంక్ వారి నుండి బ్లడ్ డోనర్ ప్రశంసాపత్రం అందుకున్నారు. మిత్రులు రాజ్‌కుమార్ అభినందించారు.వారి వెంట బత్తిని సురేష్‌గౌడ్,తదితరులు ఉన్నారు.

## డిఎస్పీ రాష్ట్ర కమిటీ సమావేశం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాష్ట్ర కమిటీ తీసుకున్న పలు నిర్ణయాలు,డైరెక్షన్ చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా డిఎస్పీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ శ్రీకాంత్ మహారాజ్ హరీష్‌గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు.తదనంతరం రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ మహారాజ్,హరీష్‌గౌడ్,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిఎస్పీ నుండి ముఖ్య నాయకులు ధమ్మ సమాజ్ పార్టీలో చేరినారు.బిఎస్పీ జగిత్యాల జిల్లా కన్వీనర్ ముజాహిద్ ఇబ్రహీంపట్నం మండల బిఎస్పీ నాయకులు కిషోర్ మెట్‌పల్లి మండల బిఎస్పీ నాయకులు శ్రీకాంత్‌లు ధర్మ సమాజ్‌పార్టీలో చేరడం జరిగింది.విశారదన్ మహరాజ్ నాయకత్వంలో పనిచేసి 93 శాతం పీడితుల పక్షాన బిసి,ఎస్సీ,ఎస్టీల అందరం కలిసి బహుజన రాజ్యాన్ని త్వరలో సాధిస్తామని తెలియజేయడం జరిగిందిన.ఈ కార్యక్రమంలో డిఎస్పీ జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి చైతన్య గంగరాజాం శివ కోటేశ్,రమేష్,ఉపేంద్ర జీవన్ నరేష్‌బాబు,ప్రవీత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతా,రామచంద్రుల తృతీయ కళ్యాణ మహోత్సవం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం కమ్మునూర్ గ్రామంలో తృతీయ వార్షికోత్సవ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం శ్రీవొద్దిపర్తి మధుకుమార్ ఆచార్యులు సముద్రాల రంగనాథ చార్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైబవంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీసీతారాముల దాంపత్య జీవనంలా బార్య భర్తల ప్రేమానురాగాలు ఎలా ఉండాలో రామ లక్ష్మణుల లాగా అన్నదమ్ముల ఎలా కలిసి ఉండాలో రామాంజనేయులు అనుబంధం గురించి మదుకుమార్ ఆచార్యులు,చాలా భాగా వివరించారు.ఈ కార్యక్రమంలో కమ్మునూర్ గ్రామ ప్రజలు,హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాములకు కళ్యాణం వీక్షించడం జరిగింది.



## ఇరుకు రోడ్లుతో ఇబ్బందులు

### రాసుకునేలా వెళ్తున్న వాహనాలు

### పార్కింగ్ సదుపాయం లేని వ్యాపార సంస్థలు

### ఇరువైపులా రోడ్డుపై వాహనాల నిలిపివేత

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తుంగూర్ గ్రామం మండలంలోనే అతిపెద్ద గ్రామం అభివృద్ధిలో వేగంగా దూసుకుపోతున్న గ్రామం కానీ ఇరుకు రోడ్లతో వచ్చిపోయే వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే బీర్‌పూర్ మండలంలో కలమడుగు బ్రిడ్జి కట్టినప్పటి నుండి జగిత్యాల నుండి అదిలాబాద్ వరకు వాహనాల రాకపోకలు ఎక్కువగా పెరిగాయి.దానితో పాటు మండలం మధ్యలో గ్రామంగా తుంగూర్ వేగంగా అభివృద్ధి చెందింది.కానీ బస్టాండ్ ఏరియాలో బస్టాప్ నుండి కొల్వాయి వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ఉండడం,బస్టాప్ ఏరియాలో హోటల్ దుకాణాదారుల దగ్గర రద్దీ ఎక్కువ ఉండడం మోటార్ సైకిల్,వాహనాల రోడ్డుకి ఇరువైపులా నిలిపి ఉంచడం,బస్టాప్ ముందరే ఆటోలు నిలిపి ఉంచడం వలన రోడ్డు ఇరుకుగా మారి వన్‌వే రోడ్డు లాగా కనిపిస్తుండడంతో ఒకేసారి ఎదురు ఎదురుగా వచ్చే వాహనాలు వెళ్లలేక రాసుకునేలా ప్రమాదాలు జరిగేలా ఉన్నాయి.వేగంగా వచ్చే వాహనాలదారులతో ఏ సమయంలో ఎం ప్రమాదం జరుగుతుందో అనే ఆందోళనలో తుంగూర్ ప్రజలు ఉన్నారు.ఇప్పటికైనా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కొని తుంగూర్ బస్టాప్ ఏరియాలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలపకుండా కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని బీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి భీమ్‌రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ టోర్నమెంట్ (బిబికె) ముగ్గుల పోటీలు నిర్వహించింది.కీ.శే కంది లక్ష్మినర్సమ్మ,నారాయణ,బొమ్మెన ఎంకమ్మ,బుచ్చయ్య,ఎరసాని రాజయ్య జ్ఞాపకార్థంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు,యువతులు రంగవల్లులు వేశారు.విజేతలుగా సామాల అలేఖ్య,గుర్రం నవ్య,కళ్లెం సంధ్య,రేవెల్ల అఖిల ప్రదమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో బొమ్మెన నరేందర్,ముక్తామని,కంది స్వామి,రాయలింగు,జలేందర్,రూపేష్,ఆర్ఆర్ డిజిటల్ రమేష్,రేవెల్ల గంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీలక్ష్మి నృసింహ స్వామివారి దేవాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలస్యంగా భక్తుల రద్దీ పెరిగింది.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్థానిక గోదావరి నదిలో స్నానం ఆచరించి నృసింహాలయంతో పాటు అనుబంధ దేవాలయాలను దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది.

## భగవద్గీత శిక్షణ తరగతులు

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్‌లో వేణుగోపాల స్వామి గుడి దగ్గర శివాలయంలో భగవద్గీత శిక్షణ తరగతులు ఉదయం 7.30 నుండి 8.30 వరకు ఒక గంట పాటు భగవద్గీత శిబిర నిర్వాహకులు తీగల ధర్మారం ఉపాధ్యాయులు వేముల రామిరెడ్డి తెలిపారు.భగవద్గీతా మన పిల్లల భవిష్యత్తును మంచి మార్గంలో నడిపించే గొప్ప గ్రంథం అని బీర్‌పూర్ మండల చుట్టు ప్రక్కల గ్రామాల వారు తుంగూర్ గ్రామం వారు ప్రతి ఒక్కరు తమ పిల్లలను శిక్షణ తరగతులకు పంపిస్తే మంచి జ్ఞానాన్ని ప్రసాధించిన వారు అవుతారని తెలిపారు.భగవద్గీత శిక్షణ తరగతుల పూర్తి వివరాలు కోసం శిబిరం నిర్వహకులు వేమల రామిరెడ్డి నంబర్ 9948134362,ఆడేపు వెంకటేష్ 6304694667 నెంబర్‌లను సంప్రదించాలని తెలియజేశారు.

## ఈజిఎస్‌పై సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈనెల 27న

ధర్మపురి,ప్రభాతవార్త :

ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఈనెల 27న నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో రవీంధర్ శనివారం ఒక ప్రకటన తెలిపారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటలకు ఇట్టి కార్యక్రమం ప్రారంభం అవుతుందని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

# మండల కేంద్రంలో ప్రారంభమైన 77వ గీతా జ్ఞాన యజ్ఞం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**
గీతా సత్సంగం మల్లాపూర్ ఆధ్వర్యంలో 77వ గీతా జ్ఞాన యజ్ఞం స్థానిక కన్యక పరమేశ్వరీ ఆలయంలో శనివారం ప్రారంభమైంది. సాయంత్రం ఏర్పడ్డ ఈదురు గాలులతో విద్యుత్‌కు అంతరాయం కలిగిన లయన్స్ క్లబ్ రీజనల్ చైర్మన్ శివ శ్రీనివాస్ పూర్తి ఏర్పాటు చేసి జ్ఞాన యజ్ఞ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ తేది 25వ నుండి వచ్చేనెల 5వ తేదీ బుధవారం వరకు సాయంత్రం 6.30లకు గీతా పారాయణం ఉంటుందని దీనికి గ్రామాల వారిగా పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. నిర్వహణ ఉత్తమ గీతా ప్రబోధక్ చిలమంతుల ఛత్రపతి వ్యవస్థాపక అధ్యక్షులు గీతా సత్సంగం వారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మానవుని పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి బీజం వేసి ఆధ్యాత్మిక జ్ఞానంతో పాటు జీవన విధానంలో మేలు కొను నేర్పే మహత్తర దివ్య గ్రంథం సమస్త వేదాంత సార సంగ్రాహబూతము శ్రీ భగవద్గీత శ్రీకృష్ణ పరమాత్మ స్వయంగా అర్జునుని నిమిత్త మాత్రలు చేసి సమస్త మానవాలికి ఉద్దేశించినది శ్రీ మహా భగవద్గీత అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చంఎదిన పలువురు హాజరయ్యారు.






## మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## హన్మాన్ చాలీసా పారాయణం మొదటి వార్షికోత్సవం

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
పట్టణంలోని గోల్ హన్మాన్ ఆలయం వద్ద హన్మాన్ చాలీసా పారాయణం కార్యక్రమం మొదటి వార్షికోత్సవం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయ పురోహితులు మదన్‌శర్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హన్మాన్ చాలీసా భజన కార్యక్రమం జరిగింది. పురోహితులు మదన్ శర్మ మాట్లాడుతూ గోల్ హన్మాన్ వద్ద ప్రతి శనివారం సాయంకాలం ప్రత్యేక పూజలు, హన్మాన్ చాలీసా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలు ఉంటాయని భక్తులు ప్రతి ఒక్కరుతప్పకుండా రాగలరని హన్మాన్ అనుగ్రహం ఆశ్వీరచ్చనలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ఈతవనం దగ్ధం



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రం శివారులో గౌడ సంఘం సొంత భూమిలో శనివారం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని ఈత చెట్లు దగ్ధం అయినట్లు గీతా కార్మికులు తెలిపారు. అగ్ని మాపక సిబ్బందికి గీతా కార్మికులు ఈత వనానికి నిప్పు అంటుకున్న సమాచారాన్ని అందించారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలు అర్పినప్పటికీ 2008 చెట్లు 80% కాలినట్లు గీతా కార్మికులు వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని గీతా కార్మిక సంఘం నాయకులు కోరారు.

# విత్తనాల కొనుగోళ్ళలో జాగ్రత్తలు తీసుకోవాలి



**వ్యవసాయాధికారి షాహిద్ అలీ**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**
రైతులు విత్తనాల కొనుగోళ్ళలో మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి షాహిద్ అలీ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, చౌలమద్ది, చింతలపేట, మెట్లచిట్టాపూర్, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీది తండా గ్రామాలలోని రైతులకు శనివారం విత్తనాల కొనుగోలు, వ్యవసాయ పద్ధతులపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ గుర్తింపు ఉన్న దుకాణాల్లో మాత్రమే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని, వాటికి రశీదులు పొందాలన్నారు. పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యత గల విత్తనాలు, ఎరువులు, మందులను ఎంచుకోవడం ఎంతో కీలకం అన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారైన తేది, కాలం ముగిసే తేదీ సరిచూసుకోవాలని అన్నారు. విడి విత్తనాలు అమ్మేందుకు వచ్చిన వారి వివరాలు వ్యవసాయ అధికారులకు తెలిపాలన్నారు. విత్తనాల కొనుగోళ్ళలో డీలర్లు ప్రతి రైతుకు అమ్మే విత్తనాల లాట్ నెంబర్, సాగు చేసే పంట, వారు తీసుకునే వాటి వివరాలను రిజిస్టార్‌లో నమోదు చేయాలన్నారు. నాణ్యమైన విత్తనాలను అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాజు, భూమేశ్వర్, సాగర్, వినోద్, మనోజ్ఞ, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించని స్వీట్ హౌస్‌లపై మున్సిపల్ సిబ్బంది దాడులు



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
నాణ్యత ప్రమాణాలు పాటించని స్వీట్ హౌస్‌లపై శనివారం మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కమీషనర్ టీ. మోహన్ ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలు పాటించని పలు స్వీట్ హౌస్‌లపై దాడులు నిర్వహించామని తెలిపారు. స్వీట్ హౌస్‌లో, హోటల్స్‌లలో, రెస్టారెంట్‌లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్లాస్టిక్స్ కవర్స్ వాడరాదని జూట్ బ్యాగ్‌లు వాడాలని తెలిపారు. ప్లాస్టిక్ వాడిని హోటల్ యాజమానులకు జారీమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ముజీబ్, పున్నం నాయక్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఆర్టీసి బస్‌డిపోలో హెల్త్ ఛాలెంజ్

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:**
మెట్‌పల్లి ఆర్టీసి బస్‌డిపోలో హెల్త్ ఛాలెంజ్ – 2 వైద్య శిబిరం డిపో మేనేజర్ వేదవతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ తమ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్య సూత్రల గురించి వివరించారు. గ్రౌండ్ హెల్త్ – 2 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25,26,28 తేదీలలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేసుకొని తమ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గట్ల రమేష్, టి. శ్రీనివాస్, శ్రీనివాస్, మంజుల, సీహెచ్ శేఖర్, నాగన్న,నాగష్, రాములు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలి

**పట్టభద్రులతో ముఖాముఖి కార్యక్రమంలో**

**బిఆర్‌ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్**

**ములుగు, మే 25, ప్రభాతవార్త :**
బిఆర్‌ఎస్ ములుగు జిల్లా సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ బిఆర్‌ఎస్ ఎన్నికల అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు పాటుపడుతున్నారు. ములుగు పట్టణంలోని ప్రముఖ ప్రైవేటు విద్యాసంస్థల టీచర్స్ పట్టభద్రులతో ఉన్నత విద్యావంతులతో శనివారం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టభద్రులను, విద్యావంతులను, ఉద్యోగులను చైతన్య పరుస్తున్నాడు. ఈ సందర్భంగా గండ్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ నేత కేసిఆర్ బలపరిచిన పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపిస్తే పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంలో గళమెత్తుతాడని తెలిపారు. విద్యావ్యవస్థ పట్ల సంపూర్ణ అవగాహన ఉన్న స్థానిక యువనాయకుడు, పోస్టు గ్రాడ్యుయేషన్ తో బిఆర్‌ఓస్ పార్టీలో చేరి ప్రజా సేవకే అంకితమవుతున్న గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ దంపతులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. ఏనుగు రాకేశ్ రెడ్డి సీరియల్ నెంబర్ 3 పైన మీ అమూల్యమైన మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకోవాలని సుధీర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు, పట్టభద్రులు, ఎనగందుల వెంకటేష్, ఎనగందుల శ్రావణ్, మేర్గు సంతోష్, మేరుగు నగేష్, అజ్మీరా రాజు నాయక్, చాంద్ పాషా,తుల విజయ్,చుక్క నరేష్, అనిల్, వినిల్ పాల్గొన్నారు.

## రామప్పను దర్శించుకున్న ఎమ్మెల్యే కోవా లక్ష్మీ

**రాకేశ్ రెడ్డి గెలుపుకై ప్రత్యేక పూజలు**

**కోవా లక్ష్మీతో ప్రచారంలో భూక్య జంపన్న**

వెంకటాపూర్, మే 25, ప్రభాతవార్త : ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా ములుగు జిల్లా ఇంచార్జీగా నియామకమైన అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ గత వారం రోజులుగా ములుగు జిల్లాలోని పలు మండలాల్లో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి గెలుపుకై ముమ్మరంగా ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం చివరి రోజున వెంకటాపూర్ మండలంలో ప్రచారం ముగించుకొన్న అనంతరం బిఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ తో కలిసి శనివారం రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏనుగు రాకేశ్ రెడ్డి గెలువాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఆర్గనైజర్ నాజర్ ఖాన్, రాజేందర్, రాజు, మురళి, గణేష్, సరస్వతి, సరళ, శ్రీకాంత్, నవ్య, శ్రీధర్, భీష్మేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టం తీసుకు రావాలి

### బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్



**ముస్తాబాద్, ప్రభాతవార్త.** రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామానికి చెందిన కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు విద్యను వ్యాపారంగా చేసుకొని ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల హామీలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతానికి పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ గురుకుల హాస్టల్స్, యూనివర్సిటీలలో మౌళిక వసతులు కల్పించి, విద్యా ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని, విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, నాయకులు ఎండి.రియాన్, కొడం నరేష్, కొడం వెంకటేష్, సామల శ్రీకాంత్, రాపల్లి భాను, అరవింద్ తదితరులున్నారు.




## సిపిఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్

### నిండు ప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ



**ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** హార్ట్ ఎటాక్‌తో కుప్పకూలిన మహిళకు సిపిఆర్ చేసి నిండు ప్రాణాలను కాపాడాడు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఆర్ కానిస్టేబుల్ గడ్డమీది శ్రీనివాస్. తండ్రి శంకర్ మరణ వార్త విని గుండె పోటుకు గురై సిరిసిల్ల పట్టణం గాంధీనగర్‌కు చెందిన చిలగాని అనూహ్య అనే మహిళ కుప్పకూలి పోయింది. ఇంట్లో నుంచి కేకలు వినబడటంతో అక్కడ ఏం జరిగిందో ఇంట్లో వాళ్లు గమనించే లోపే సమీపంలో ఉన్న సదరు కానిస్టేబుల్ గడ్డమీది శ్రీనివాస్ ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. వెంటనే ఇంట్లోకి పరుగెత్తుకు వెళ్లి కుప్ప కూలిన అనూహ్యకు గుండె పోటు వచ్చినట్లు గుర్తించి వెంటనే సిపిఆర్ చేశారు. అనంతరం సమీపంలోని ఆసుపత్రికి తన సొంత వాహనంలో తరలించారు. కానిస్టేబుల్ చాకచక్యంతో ఆమెప్రాణాలతో బయట పడింది. ప్రస్తుతం ఆమెకు తారక రామారావు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. సిపిఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌తోపాటు పలువురు అభినందించారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఎస్.ఐ ఎల్ రాజు గౌడ్



**ఇల్లంతకుంట, మే 25, ప్రభాతవార్త :** రైతులకు నకిలీ విత్తనాలు అమ్మినట్టు ఉంటే కఠిన పరమైన చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట ఎస్సై ఎల్ రాజు గౌడ్ అన్నారు. శనివారం రోజున ఇల్లంతకుంట మండలంలోని విత్తన మరియు ఎరువుల డీలర్లతో వైశ్య భవన్‌లో సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. మండల రైతాంగం ఖరీఫ్ సీజన్లో వేసేటువంటి విత్తనాల కోసం మండలంలోని లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల వద్దనే విత్తనాలు ఎరువులు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు అమ్మిన డీలర్లపై చర్యలు తీసుకుంటామని ఎస్సై పేర్కొన్నారు. గ్రామాలలో ఇతర రాష్ట్రాలకు చెందినవారు తెల్ల సంచులలో వరి విత్తనాలను పత్తి విత్తనాలను కొన్ని ప్రాంతాలలో అమ్ముతున్నట్టు వార్తలు వస్తున్నాయని అలాంటి వారి పట్ల మండల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని తెల్ల సంచులలో ఉన్నటువంటి విత్తనాలను కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు. లూజు విత్తనాలు కూడా కొనుగోలు చేయవద్దని ఆయన తెలిపారు. పత్తి విత్తనాలు విక్రయించే డీలర్లు తప్పనిసరిగా రైతుల పేర్లు నమోదు చేసుకోవాలని వారికి రసీదు ఇవ్వాలని డీలర్లకు సూచించారు. గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు ఉంటే అలాంటి సమాచారాన్ని వనయవసాయ అధికారులకు గానీ పోలీసు వారికి గాని సమాచారం అందించాలని ఆయన మండల ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విత్తన ఎరువుల డీలర్లు కిషన్ ఆంజనేయులు మరియు వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు అర్చన గంగ రవళి శిరీష పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరీ



### ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి , బొప్పాపూర్ గ్రామాల ఆర్యవైశ్య కుటుంబాల కుల దైవం వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో వాసవి మాతకు అభిషేకం, కలషాల పూజ, నవగ్రహ పూజ నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అల్పాహారం, అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి రాజశంతోపాటు పలువురు కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య కుటుంబాల వారు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**ఇల్లంతకుంట, మే 25, ప్రభాతవార్త :** ఇల్లంతకుంట మండల కేంద్రంలో శనివారం రోజు రాత్రి 8 గంటలకు హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ మాల ధారణ భక్తులు ఘనంగా నిర్వహించారు. పాటిమీది హనుమాన్ దేవాలయం నుండి ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్లో ఊరేగిస్తూ ముందున హనుమాన్ మాల ధారణ భక్తులు రామ నామ కీర్తనలు పాడుకుంటూ నృత్యానయలు చేసుకుంటూ వీదుల వెంబడి వెళ్లారు. శోభాయాత్ర మండల కేంద్రంలోని నలుమూలలలో నుండి వెళ్లారు. శోభాయాత్రను చూసిన పలువురు ఆనందాన్ని వ్యక్తపరిచారు. హనుమాన్ మాల ధారణ 21 రోజు 41 రోజు 108 రోజులు వేస్తుంటారు. వచ్చే నెల ఒకటవ తారీఖున హనుమాన్ జయంతి ఉన్న సందర్భంగా శనివారం రోజున రాత్రి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ వేసిన పిఈటి నర్ర శ్రీనివాసరెడ్డి ఇల్లంతకుంట యువజన సంఘాల అధ్యక్షుడు ఉప్పల అమరేందర్ మానకొండూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి కుమార్ తదితర హనుమాన్ మాల ధారణ స్వాములు 40 మంది వరకు ఉన్నారు.





## రైతే ధ్యేయంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్



**ఇల్లంతకుంట, మే 25, ప్రభాతవార్త :** రైతే ధ్యేయంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ అని మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. శనివారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉండి రైతుల యోగక్షేమాలు ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని హరీష్‌రావు కేటీఆర్‌లను దుయ్య బెట్టారు. తమ ప్రభుత్వం వచ్చి మూడు నెలలైనా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని త్వరలోనే రైతు రుణమాఫీకి కార్యాచరణ చేపట్టి రైతు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఒక లక్ష రుణమాఫీ చేస్తామని 2023 వరకు దాని ఊసే ఎత్తకుండా పోయిన ప్రభుత్వం భీఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. వడ్ల కొనుగోలులో రైతుల వద్ద 10 కేజీల వరకు తరుగు పేరుతో కటింగ్ చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని పసులవెంకటి ఆరోపించారు. వచ్చే పంట కాలం నుండి రైతులకు బోనస్ 500 రూపాయలు చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ హరీష్ రావులు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు.

## నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి ప్రేమేందర్‌రెడ్డి



**పాలకుర్తి, మే 25 ప్రభాతవార్త :** బీజేపీ పార్టీలో అనేక బాధ్యతలు నిర్వర్తించి నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని, అతడి గెలుపుకోసం పాలకుర్తి మండలకేంద్రంతోపాటు బమ్మెర, రాఘవాపురం, గూడూరు, తిరుమలగిరి, ఈరవెన్ను శాతాపురం గ్రామాలలో విస్తృత ప్రచారంను బీజేపీ నాయకులు నిర్వహించినట్లు జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు వరకు బీజేపీ పార్టీలో అనేక బాధ్యతలు నిర్వర్తించి నమ్మిన సిద్ధాంతంకోసం పనిచేస్తున్న వ్యక్తి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి అని, వారికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవికుమార్, నిరంజన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌రామారావు, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, యువమోర్చ నాయకులు పూజారి మహేష్, సురేష్, బచ్చు శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్లు ఈర్లరాజు, పులి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రతిష్టను దెబ్బతీసిన వారిపై కాంగ్రెస్ అధిష్టానం సస్పెన్షన్ వేటు

- మరోకరికి షోకాజ్ నోటీసులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన 10 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టడంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ శ్రేయాభిలాషులు, ఎన్నుకున్న ప్రజలు సంబరాలలో మునిగి తేలుతుంటే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రూపులుగా విడిపోయి ఆధిపత్యం కోసం శుక్రవారం విలేకరుల సమావేశంలో నోరు జారడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టానం పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి. చిన్నారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ లు క్రమశిక్షణ ఉల్లంఘించిన కాంగ్రెస్ పార్టీ నేతలు కసుబోజుల వెంకన్న, ఒల్లాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి. సలీం పాషా, వాసాల రామస్వామి లను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించినట్లు మాజీ మార్కెట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి కి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం విలేకరులకు విడుదల చేసిన రెండు పేజీల లేఖలో పేర్కొన్నారు. పూర్తి వివరాలలోకి వెళ్తే... హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పై జమ్మికుంటలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్దేశపూర్వకంగా బహిష్కృత నేతలు కక్ష్య పూరితంగా అసందర్భమైన ఆరోపణలు చేసినట్లు లేఖలో కాంగ్రెస్ అధ్యక్షులు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు ఏదైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా చర్చించుకోవాల్సిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రిక విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, వొల్లాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి. సలీం పాషా, వాసాల రామస్వామిల పై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. వీరిలో కొంత మంది నాయకులు పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర రాజకీయ పార్టీలోకి వలస వెళ్ళి ఐటీవలనే బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ లోకి వచ్చారని, పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా ఇతర పార్టీలకు అనుకూలంగా వ్యవహరించడం పై జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సీరియస్ గా తీసుకుంది. సోషల్ మీడియా వేదికగా పార్టీని దుష్ప్రచారం చేయడాన్ని రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణించినట్లు అధ్యక్షులు సత్యనారాయణ తన లేఖలో పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయడం, కాంగ్రెస్ అధిష్టానం ఇచ్చిన హామీలను విశ్వసించిన ప్రజలు ఓటు వేయడం జరిగిందని, పార్టీ కార్యాకలపాలకు వ్యతిరేకంగా పాల్పడుతున్న ఈ నాయకులు తమ వల్లనే ఓట్లు పడ్డాయని ప్రజల్లో అయోమయం కలిగే విధంగా ప్రచారం చేసుకోవడాన్ని పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు సత్యనారాయణ తన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఈ నేతలపై చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇక ముందు వేటైటే ఎలాంటి కార్యక్రమాలలో కూడా బహిష్కృత నాయకులకు కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీలతో సీనియర్ నాయకునిగా తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన షోకాజ్ నోటీస్ అందిన వారం రోజుల లోపు ఎందుకు తనపై చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ వివరించారు.




# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వరంగల్ భద్రకాళి ఆలయంలో భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం అభయాంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

# రెండవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 512 మంది, రెండవ సంవత్సరం పరీక్షకు 187 మంది హాజరు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు రెండవ రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ రోజు ఆంగ్ల భాష పరీక్ష జరిగిందని, ఉదయం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 557 మంది హాజరు కావాల్సి ఉండగా, 512 మంది హాజరు అయ్యారని, 45 మంది గైర్హాజరు అయ్యారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు 197 మంది హాజరు కావాల్సి ఉండగా, 187 మంది హాజరు అయ్యారని, 10 మంది గైర్హాజరయ్యారని, రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు.

# మంత్రి వర్గ విస్తరణలో ఎమ్మెల్యే ఆది శ్రీనన్నకుచోటు దక్కేనా ?

- మండల ముఖ్య నాయకుల గుస గుసలు





**మేడిపల్లి, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రేవంత్‌రెడ్డి మంత్రి వర్గంలో మంత్రి పదవి రేసులో వున్న ఆది శ్రీనన్నకు మంత్రి పదవి దక్కలేదు. ఆధిష్టానం కేవలం 11 మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించింది. మిగిలిన ఆరుగురు మంత్రులతో ఈ సారి ఏర్పాటు చేసే మంత్రి వర్గంలో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనన్నకు చోటు దక్కుతుందని మండల ముఖ్య నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టి నుండి కాకుండా దశాబ్దాల కాలంగా ప్రజలతో మమేకమైవున్న నాయకుడు శ్రీనన్న ప్రతి రోజు ఏదో ఒక కార్యక్రమం ఆది శుభకార్యమైన, దైవకార్యమైన, ప్రభుత్వ కార్యక్రమమైన, ఓదార్పైనా, పరామర్శయైన ప్రజలలో వుండే నాయకుడిగా ప్రజలు అభిమానిస్తారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఊళ్ళో తన మార్క్ రావాలని కార్యకర్తల్ని ముందుండి నడిపించారు. అలాగే ఎన్నికల సమయంలో గల్ఫ్ బాధితుల బాధలు తీర్చుతానని ఇచ్చిన మాట కోసం దుబాయ్‌లో పర్యటించి వారితో చర్చించి తిరిగి దుబాయ్ నుండి నేరుగా ముఖ్యమంత్రిని కలిసి వచ్చిన నాయకుడు శ్రీనన్న. ఈ సారి మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కితే మండలంలోని ఎక్కువగా అభివృద్ధి జరుగుతుందని ప్రజలు కోరుకుంటున్నారు. మండల ప్రజలని తన కుటుంబ సభ్యులుగా భావించి రేయింబవళ్ళు ప్రజల తల్లో నాలుకలా వుండే శ్రీనన్నకు మంత్రి పదవి దక్కితే మండలం మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్య నాయకులు, ప్రజలు కోరుకుంటున్నారు.

# మే 31లోపు ఎస్సీ గురుకులాల్లో జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు గడువు

- ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి జెజె.థెరిస్సా

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 31లోపు ఎస్సీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి జెజె.థెరిస్సా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి నాన్ సిఓఈ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, 2023-24లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మే 31లోపు గురుకుల సొసైటీ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపిసి, బైపిసి, ఎంఈసి, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు రుసుము వంద రూపాయలు ఆన్‌లైన్‌లో చెల్లించి తమ దరఖాస్తులను మే 31లోపు సమర్పించాలని, ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గత నెల రోజులుగా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 ఏరియా ఉద్యోగుల పిల్లలకు, మాజీ ఉద్యోగుల పిల్లలకు, పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ హాజరై శిక్షణ పొందిన క్రీడాకారులకు టీ షర్ట్, షార్ట్స్ అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణ శిబిరంలో సెలవులలో బాల బాలికలకు ఒక నెల రోజుల పాటు క్రీడా అంశాల మీద శిక్షణ శిబిరం నిర్వహించడం ద్వారా వారిలో మానసిక పరివక్వతకు, ఎదుగుదలకు, జీవితంలో సాధించాలనే తపన ఒక పట్టుదల పెరగడమే కాకుండా వివిధ క్రీడాంశాలలో ఆసక్తి కనబరిచిన ప్రతి ఒక్కరిలో గెలుపొందాలనే పోటీ తత్వం, తపన, క్రమశిక్షణ అలవర్చుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చీఫ్ కో ఆర్డినేటర్, జిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మీనారాయణ,




ఎస్ఓటుజిఎం రాంమోహన్, సిఎంఓఎఐ కార్యదర్శి కోలా మల్లేష్, ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రహ్మణ్యం, ఏఐటియుసి బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ రంగు శ్రీనివాస్, ఆర్జీ 1 ఏరియా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ గౌరవ కార్యదర్శి బంగారు సారంగపాణి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ గాండ్ల రాజయ్య, కోచ్‌లు షాభానా, సోనియా, వినోద్, శ్రీనివాస్, మొండయ్య, నవీన్ తదితరులున్నారు.

# నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు

- ఎక్కడికక్కడే కూరుకుపోయిన డ్రైనేజీలు - కొత్తపేట గ్రామస్తుల ఆవేదన

**బోయినిపల్లి, ప్రభాత వార్త:** బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలోని ఎస్సి కాలనీకి వెళ్ళే రహదారి పక్కన మరియు ఎస్సి కాలనీలో గల డ్రైనేజీలలో చెత్తాచెదారం, మట్టితో, పిచ్చి చెట్లతో కూరుకుపోయాయి. మురుగునీరు ఎక్కడికక్కడే నిల్వ ఉండి దురవాసన రావడంతో దోమల బెడద ఎక్కువ అయింది. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులకు విషజ్వారాలు సోకి ఆసుపత్రుల పాలవుతున్న గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ వారు పట్టించుకోకపోవడం లేని వైనం కళ్ళముందే కనిపిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. కానీ కొత్తపేట గ్రామంలో కార్యదర్శి కి గ్రామపంచాయతీ చేతిలో అధికారం ఉన్న పట్టించుకోవడం లేదని, అలాగే విధులకు చుట్టపు చూపుగా రావడం, పోవడం గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి పారిశుద్ధ్య పనులను పట్టించుకోవడం లేదని అన్నారు. తద్వారా గ్రామంలోని సమస్యలు పరిష్కారం కాకుండా పారిశుద్ధ్య పనులు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, డ్రైనేజీ కాల్వలోకి మట్టి కొట్టుకుపోవడం



వల్ల ఎక్కడికక్కడే మురికి నీరు నిలిచిపోయి నెలల తరబడి చెత్తా చెదారంతో పిచ్చి చెట్లతో డ్రైనేజీలు మట్టితో కూరుకుపోయాయి. మురికి నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద ఎక్కువైందని, తద్వారా ప్రజలు విషజ్వరాలకు గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చెత్తాచెదారంతో కూరుకుపోయిన డ్రైనేజీ కాలువలను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం, జాతర

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి రథోత్సవం శనివారం వైభవంగా జరిగింది. రథోత్సవం సందర్భంగా స్వామివారిని విగ్రహాలను రథోత్సవంలో ఏర్పరిచి ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి జాతరకు కరీంనగర్ పట్టణం, తిమ్మాపూర్, మానకొండూర్ మండలాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యకోసం వైద్యసేవలు, త్రాగునీరు పలు సేవలను దేవాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధికి సర్కారు ప్రత్యేక కృషి





- అందుకే యూనిఫామ్స్ కుట్టే బాధ్యత అప్పగించింది
- త్వరగా డ్రెస్సులు తయారు చేయండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :** మహిళల ఆర్థిక అభివృద్ధికి సర్కారు ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఇందుకోసమే మహిళా సంఘాలకు యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ప్రభుత్వం అప్పగించిందని తెలిపారు. శనివారం కరీంనగర్‌లోని భాగ్యనగర్, సరస్వతి నగర్‌లో మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. యూనిఫామ్స్ తయారీపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దారం కట్ కాకుండా డబుల్ స్టిచ్చింగ్ చేసి, ఏడాది పాటు ఉండేలా యూనిఫామ్స్ తయారు చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో డ్రెస్సులను కట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్కూల్ పిల్లలకు అవసరమయ్యే జ్యూట్ బ్యాగులను తయారు చేయాలని సూచించారు. ఇందుకు తయారు చేసే విధానంపై స్వయంగా కలెక్టర్ నిర్వాహకులకు వివరించారు. జ్యూట్ బ్యాగులు పిల్లలు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ యూనిఫామ్స్ త్వరగా తయారుచేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభంలోపు విద్యార్థులకు యూనిఫామ్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమైన విద్య అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టామని చెప్పారు. విద్యార్థులు కొత్త వాతావరణంలో అడుగుపెట్టేలా పాఠశాలలను రూపు దిద్దుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మెప్మా పీడీ స్వరూపారాణి, డీఎంసీ శ్రీవాణి, టీఎంసీ అనిత, సిఓలు, మహిళలు పాల్గొన్నారు.

# మానవ హక్కులను హరిస్తున్న.. ఆపరేషన్ ఖగార్ ను వెంటనే నిలిపివేయాలి

- ప్రజా సంఘాల డిమాండ్



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:** ప్రజాస్వామ్య దేశంలో పీడిత ప్రజలకు చెందావల్సిన సహజ వనరుల సంపదలను వారికే దక్కే విధంగా పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలే తప్ప వారి సంపద వారికి దక్కకుండా వారి నోట్లో మట్టి కొట్టి కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ఎన్‌డిఏ సర్కార్ లోని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా ల నాయకత్వంలోని ప్రభుత్వం మానవ హక్కులను హరించే విధంగా ఆపరేషన్ ఖగార్ పేరిట ఆదివాసి గిరిజన ప్రజలపై కొనసాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ప్రాంతంలోని ప్రజా సంఘాలు, భారత్ బచావో, ప్రజాస్వామిక హక్కుల సంఘాలు సాహిత్య సంస్థలు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాలలో ఆదివాస ప్రజలకు దక్కవాల్సిన వనరులను దోచుకునేందుకు జరుగుతున్న కుట్రలను ఎదురిస్తున్న ప్రజలను, ప్రజా సంఘాలను ప్రభుత్వం కట్టడి చేయడం అప్రజాస్వామికమని భారత్ బచావో సంస్థకు చెందిన భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకటరాజం, మాదిగ మేధావుల ఫోరం నాయకులు వేల్పుల రత్నం, మొగిలయ్య, జనసాహితి సాహిత్య సంస్థ కన్వీనర్ ఆవునూరి సమ్మయ్య, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పలకల ఈశ్వర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్ లు శనివారం విడుదల చేసిన ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ పేరిట భారత సైన్యం ఆదివాస గిరిజన ప్రజల పైన ప్రజా ఉద్యమాలు జరిపే మావోయిస్టు పార్టీ కార్యకర్తల పైన పోలీస్ పార్టీ బలగాలు అమనవీయంగా దాడులు జరుపుతూ ఎదురుకాల్పుల పేరుతో (ఎన్‌కౌంటర్లు) అమాయక ఆదివాసి ప్రజలను హత్యాకాండకు గురి చేస్తున్నారని వారు తమ ప్రకటనలో తీవ్రంగా ఆరోపించారు. దేశంలోని కార్పొరేట్ కంపెనీల మెప్పు పొందడం కోసం పాలక ప్రభుత్వాలు సైన్యాన్ని అమాయక ప్రజలపై ఉసిగొల్పుతూ తమ సొంత ప్రయోజనాల కోసమే అప్రకటిత యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. అన్ని రకాల మౌళిక సదుపాయాలకు దూరంగా ఉండి దుర్భర జీవితాలను గడుపుతున్న ఆదివాసి ప్రజల సమస్యల పరిష్కారానికి పని చేయాల్సిన పాలక ప్రభుత్వాలు అమాయక ప్రజలపై పోలీసు బలగాలను ఉసిగోల్పడం అప్రజాస్వామికమని, మధ్య భారతంలోని అటవీ ప్రాంతాల నుండి తక్షణమే పోలీస్ బలగాలను ఉపసంహరించుకోవాలని, మానవ హక్కులను కాపాడుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రజల పై పాలకులు కొనసాగిస్తున్న మరణకాండ పై సత్వరమే న్యాయ విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నేతలు తమ లేఖలో పేర్కొన్నారు.

# ఈదురు గాలుల బీభత్సానికి ముస్తాబాద్ ఆగమాగం

- గంట పాటు భారీగా గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం
- నేల కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు - సంభవించిన ఆస్తినష్టం

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** శనివారం సాయంత్రం భారీ ఈదురు గాలుల బీభత్సానికి ముస్తాబాద్ మండలం ఆగమాగమయ్యింది. అప్పటి వరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న మండలంలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. భారీ ఈదురు గాలులు, మబ్బులు కమ్ముకొని ఉరుములు మెరుపులతో కూడి ముస్తాబాద్ మండలంలో వర్షం కురిసింది. గంటకు పైగా వీచిన భారీ గాలులు మండలంలో బీభత్సాన్ని సృష్టించి పోయాయి. భారీ ఈదురు గాలులు మండలంలో ఎంతో నష్టాన్ని తెచ్చి పెట్టాయి. గంటకు పైగా వీచిన గాలులతో మండలంలో చెట్లు నెలకొరిగాయి. అంతేగాకుండా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు సైతం నెలకొరిగాయంటే అర్థం చేసుకోవచ్చు ఈదురు గాలుల బీభత్సాన్ని. గాలులు సృష్టించిన బీభత్సవంతో మండలంలోని చాలా గ్రామాల్లో ఎక్కడ పడితే అక్కడ రోడ్లకు అడ్డంగా చెట్లు నేలకు ఒరగడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. అంతేగాకుండా చెట్టు కింద పార్కింగ్ చేసిన కార్లపై భారీ వృక్షం కూలిపడ్డ సంఘటన ముస్తాబాద్ మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ సంఘటన జరిగిన సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. కాగా అధికారులు తక్షణమే స్పందించిన రోడ్లకు అడ్డంగా నేలకొరిగిన చెట్లను తొలగించారు. అంతేగాకుండా నేల కూలిన విద్యుత్ స్థంబాలను, విద్యుత్ తీగలను, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులు చేయిస్తున్నారు.







## కరీంనగర్ వార్త

# రేకుర్తి కంటి ఆసుపత్రిలో మాడ్యులర్ ఓటీ కాంప్లెక్స్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ కంటి ఆసుపత్రి రేకుర్తిలో శనివారం మాడ్యులర్ ఓటీ కాంప్లెక్స్ లయన్ జీఆర్ సూర్యరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండ వేణు మూర్తి మాట్లాడుతూ.. ఇలాంటి అత్యాధునిక మాడ్యులర్ థియేటర్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆసుపత్రికి గర్వకారణం అన్ని, ఈ ఆధునిక కంటి వైద్య సేవలు మీరు అందరూ అవసరాన్ని బట్టి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ట్రస్టీలు వైస్ చైర్మన్ చిదురు సురేష్, కార్యదర్శి ప్రకాష్ హోల్లా, రాజిరెడ్డి ఎంసీసీ, ఎన్.వెంకటేశ్వర్ రావు డీజీ, ఎస్.కోదండరాం, మోర భద్రేవం, ఆసుపత్రి డాక్టర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జ్యోతినగర్ శ్రీ మహాలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ 4వ బ్రహ్మోత్సవాల కరపత్రాన్ని శనివారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వారి నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్ గందెం మాధవి మహేష్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్వర్లు, గోపాల్ రావు, భూపతి, మురళి, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యానికి సైతం గిట్టుబాటు ధర కల్పించాలి

- కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి
- రైతుల పక్షాన అండగా ఉంటాం - బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నష్టపోయిన పంట ధాన్యానికి సైతం గిట్టుబాటు ధర కల్పించాలని బిఆర్ఎస్ పెద్దపల్లి నియోజక వర్గ నాయకురాలు దాసరి ఉష అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాల్లోని ఐకెపి సెంటర్లను ఆమె పరిశీలించి, రైతుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్లీ పంటలు వేసే సమయం ఆసన్నమైందని, కానీ ఇంకా వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో దాపురించిందని అన్నారు. నేడు హనుమంతునిపేట, రాంపల్లి, జాఫర్ ఖాన్ పేట ఇలా చూసుకుంటే ఎన్నో గ్రామాల్లో ఇంకా కూడా వడ్లను కొనుగోలు చేయలేని పరిస్థితిలో ఉందని, ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రైతున్న కుటుంబాలకు నేడు భరోసా లేకుండా పోయిందని అన్నారు. ఎన్నికల ముందు ధాన్యం కొనుగోలుకు కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు 1 క్వింటాల్‌కు 10 కిలోల కటింగ్ చేస్తుందని, రైతులందరూ కటింగ్ సమస్యతోనే బాధ పడుతున్నారని, వడ్లు తడిచిన మొలకెత్తిన కొంటామని అంటున్నారు కానీ కటింగ్ చేస్తున్నారని, రైతుల సమస్యలు తెలుసుకొని, వెంటనే కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. జాఫర్ ఖాన్‌పేట గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు తిప్పాని శ్రావణ్ కుమార్, యూత్ ఉపాధ్యక్షుడు ఎంబాడి చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి నరేష్, కుమార్, గౌడ ప్రభాకర్, తోట శ్రీకాంత్, యాదగిరి సతీష్, సంఘ శ్రీనివాస్, పోషాలు, కుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.



# అక్రమ మట్టి తరలింపు పై ఫిర్యాదు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధీ హామీ పథకం పనుల్లో మట్టి అక్రమ తరలింపు పై విచారణ చేసి అక్రమార్కులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ అనితా రామచంద్రన్ కి దొంతరవేన రమేష్, బండారి కుమార్ లు ఫిర్యాదు చేశారు. మాచనపల్లి గ్రామంలో ఉపాధీ హామీ పనుల్లో ఊరుకుంట చెరువుమట్టి అక్రమ తరలింపు గ్రామ ఎంపిటిసి పొలసాని రాజేశ్వర్ రావు, మాజీ గ్రామ సర్పంచ్ బొజ్జం కల్పన తిరుపతి రెడ్డి, వార్డు మెంబర్ ఒరుగంటి లత, గ్రామ కార్యదర్శి శివ రంజని, ఫీల్డ్ అసిస్టెంట్ అనురాధ కుమ్మక్కై గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా రైతులకు చెందాల్సిన ఊరుకుంట చెరువు మట్టిని అక్రమంగా జమ్మికుంటలోని ఇటుక బట్టీలకు తరలించుకుపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మట్టిని అమ్ముకుంటున్న సదరు సిబ్బందిపై గ్రామ ప్రజలు, నాయకులు బండారి కుమార్, మాజీ ఉప సర్పంచ్ దొంతరవేన రమేష్, పొలసాని సంపత్ రావు, గాండ్ల శ్రీను, రవీందర్ రెడ్డి ఈ విషయం పై గత వారం రోజుల క్రితం ఎంపిడివో భీమేష్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిడివో భీమేష్ విచారణ అనంతరం మట్టి అక్రమ తరలింపు విషయంలో పాత్రదారులైన గ్రామ ఫీల్డ్ ఆఫీసర్, గ్రామ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. దీనిపై చర్యలు తీసుకోకుండా షోకాజ్ నోటీసులతో సరిపుచ్చడం బాధాకరమని అన్నారు. ఈ విషయం పై రైతులకు న్యాయం చేయాలని గ్రామ ప్రజల తరపున కోరుతున్నామని పేర్కొన్నారు.

# పాపయ్యపల్లిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ మాలధారణ స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా మండలం, అర్ధ మండలం హనుమాన్ మాల ధరించి నియామ నిష్టలతో స్వామివారికి పూజిస్తారు స్వాములు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని రథంలో ఆసీనులై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. శ్రీ రామ జయరామ జయజయ రామ అంటూ రామనామ స్మరణ చేసుకుంటూ డిజే పాటలు, మేళ తాళాల మధ్య స్వాములు నృత్యాలు చేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గుండెకారి మధు, శంకర్, శ్రీనివాస్,



హరీష్, శివ, వీరేశం, సురేష్, నరేష్ తో పాటు హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను ఏవో తో కలిసి తనిఖీ చేసిన ఎస్ఐ

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం రైతుల నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులను అందించి అధిక దిగుబడి పొందాలనే ఆదేశాల మేరకు శనివారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ఆదర్శ సొసైటి, ఆగ్రోస్, కిసాన్ ఎరువుల, విత్తనాల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి గణేష్ తో కలిసి ఎస్ఐ తోట తిరుపతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు ఎరువుల వ్యాపారులకు నకిలీ విత్తనాలతో ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలంలోని బొంతుపల్లి, నర్సింగాపూర్, కొండపాక, వల్బాపూర్ గ్రామాల్లోని రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు కొనే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి గణేష్ తోపాటు విస్తరణ అధికారులు శనివారం అవగాహన కల్పించారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలంలోని గాని, గ్రామాల్లో గాని విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అధీకృత లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ వద్దనే కొనుగోలు చేసి నగదు రశీదు, విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నంబర్ తో ఉత్పత్తి తేది, ముగింపు కాలం చూసుకొని పంట పూర్తయ్యే వరకు రశీదు ను భద్రపరుచుకోవాలని సూచించారు. అంతేకాకుండా పక్క జిల్లాల, రాష్ట్రాల నుండి లూజు ఉన్న సంచులలో ని విత్తనాలు కొనుగోలు చేయరాదని, అలాంటి వారి ఆచూకీ తెలిస్తే సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాకేష్, అచ్యుత్, సంగీత, ప్రవంతి, రైతులు, చదువు జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సలీం తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## భక్తుడు పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

**మల్యాల, ప్రభాత వార్త:**
కొండగట్టు దేవస్థానం కు హైదరాబాద్ నుండి వచ్చి దర్శనం చేసుకున్న చల్ల భరత్ కుమార్ అనే భక్తుడు 80 వేల విలువ చేసే ఆపిల్ ఫోన్ పోగొట్టుకోగా మల్యాల పోలీసులకు తెలుపగా అట్టి సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకొని సదరు భక్తుడికి శనివారం మల్యాల పోలీస్ స్టేషన్ లో అందజేసినట్లు మల్యాల ఎస్ఐ రుద్ర కృష్ణ కుమార్ తెలిపారు.




## మృతి చెందిన మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి మిత్రులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన చీర్ల దేవేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులకు తమతో చదువుకున్న తోటి పదవ తరగతి మిత్రులు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు దేవేందర్ తో కలిసి చదువుకున్న పదవ తరగతి మిత్ర బృందం కలిసి తన వంతు సహాయంగా రూ. 30వేలు మృతుని భార్య, పిల్లలకు అందజేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, ఎగ్గేటి కుమారస్వామి, మహేందర్, సుదర్శన్, మధుసూదన్ రెడ్డి, రాజు, రహమాన్, రమేష్, గోపు తిరుపతి, కడెం సంపత్, పదవ తరగతి మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.




## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**మానకొండూర్ సీఐ రాజ్‌కుమార్**



మానకొండూర్, ప్రభాతవార్త : నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ కేసు నమోదు చేస్తామని మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ హెచ్చరించారు. శనివారం మండలంలోని గంగిపల్లి, గట్టుదుద్దెనపల్లి, మానకొండూర్ వివిధ గ్రామాల్లోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీ చేపట్టారు. మండలంలో 28ఎరువుల దుకాణాలు ఉన్నాయని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేముందు వ్యవసాయ శాఖ అధికారుల సూచనమేరకు కొనుగోలు చేయాలని సీఐ తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని సీఐ కోరారు.

## శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండలంలోని శ్రీనివాస్‌నగర్ గ్రామంలో శ్రీవెంకటేశ్వరస్వామి జాతర కార్యక్రమంలో శనివారం రథోత్సవం, జాతర ఘనంగా జరిగింది. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ వెంకటేశ్వరస్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరు చల్లంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండ్ర శంకర్, క్రాంతి, అంజయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తిరిగి అమ్మే వ్యక్తుల వద్ద విత్తనాలు కొనవద్దు

**మల్యాల, ప్రభాత వార్త:**
వానకాలం సీజన్ కు గాను రైతులు నకిలీ విత్తనాలు పట్ల జాగ్రత్తలు వహించి నాణ్యమైన విత్తనాలను అనుమతి కలిగిన డీలర్ వద్ద కొనుగోలు చేసి రసీద్ పొందాలని, ఎట్టి పరిస్థితుల్లో గ్రామాలలో తిరిగి అమ్మే ప్రైవేట్ వ్యక్తుల వద్ద విత్తనాలను కొనుగోలు చేయవద్దని మల్యాల మండల వ్యవసాయ అధికారి చంద్రదీపక్ సూచించారు. శనివారం మండలంలోని లంబాడిపల్లి, గుడిపేట, మ్యాడంపల్లి, సర్వాపూర్, ముత్యంపేట గ్రామాలలో పర్యటించి రైతులతో సమావేశమయ్యారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు కంపెనీ గడువు కాలపరిమితి చూసి రసీదు పొందాలని, పాలిథిన్ కవర్లు గుడ్డలలో అమ్మే విత్తనాలను కొనవద్దని తెలిపారు. అనుమతి లేకుండా గ్రామాల్లో తిరిగే విత్తన వ్యాపారులపై అధికారులకు సమాచారం ఇవ్వాలని కూడా కోరారు.

## కటింగ్ లేకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**
కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వర్షానికి తడిసిన ధాన్యాన్ని కటింగ్ లేకుండా కొనుగోలు చేయాలని టిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉషా అన్నారు. శనివారం మండలంలోని జాఫర్‌ఖాన్‌పేట గ్రామంలో ఐకెపి సెంటర్‌ను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఉష మాట్లాడుతూ మళ్లీ పంటలు వేసే సమయం ఆసన్నమైందని ఇంకా వడ్లు కొనుగోలు చేయలేని పరిస్థితిలోకాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆమె అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రైతన్న కుటుంబాలకు భరోసా లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో జాఫర్‌ఖాన్‌పేట గ్రామశాఖ యూత్ అధ్యక్షుడు,వార్డు మెంబర్ తిప్పాని శ్రావణ్‌కుమార్,యూత్ ఉపాధ్యక్షుడు ఎంబడి చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి అందూరి నరేష్,మల్లేపుల కుమార్,గౌడ ప్రభాకర్,తోట శ్రీకాంత్,తిప్పాని శ్రీనివాస్,యాదగిరి సతీష్,సంఘ శ్రీనివాస్,పోషాలు కుమార్,తిప్పాని శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోళ్లపై రైతులకు అవగాహన సదస్సు



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
ఎలిగేడు మండలం ధూళికట్ట నర్సాపూర్ నారాయణపల్లె గ్రామాల్లో శనివారం మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తన కొనుగోళ్లపై రైతులకు కల్పించారు. ఈ సందర్భంగా ఉమాపతి మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించారు. విత్తనాలు కొనేటప్పుడు దుకాణదారుల నుండి రసీదును తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ అనుమతి ఉన్న దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. పంట కోతకు వచ్చేవరకు రసీదును జాగ్రత్తగా ఉంచుకోవలన్నారు. విత్తన డీలర్లు ప్రతిరోజు విత్తన కొనుగోలు రైతుల వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ధరల పట్టిక దుకాణం ముందు తప్పక ఉండాలన్నారు.నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు,దుకాణదారులు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమంగా తుమ్మచెట్ల నరికివేత

**తరిగొప్పుల, మే 25 (ప్రభాతవార్త) :**
తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక గొల్లకుంట చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు ఇష్టానుసారంగా తుమ్మచెట్లను నరికివేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు ఈవిషయమై సమాచారం అందించగా శనివారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి ఆదేశానుసారం బీట్ ఆఫీసర్ రమేష్ చెరువులో చెట్లు నరికిన స్థలాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమంగా చెట్లు నరికిన వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు.



## విద్యారంగ సమస్యలపై బిఎస్ఎస్ ఆధ్వర్యంలో వినతి ప్రతం అందజేత



**ఎలిగేడు,ప్రభాతవార్త :**
విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని శనివారం పెద్దపల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారికి బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. కార్పొరేట్ విద్యాసంస్థలు టెక్నోపై టెక్నో ఒలంపియాడ్ లాంటి తోక పేర్లను తగిలించుకొని విద్యార్థుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి వెంట బిఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాండ్ర భూమేశ్వర్,కాంపల్లి ప్రభాకర్,సందీప్,విష్ణువర్ధన్లు ఉన్నారు.

## విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**పర్వతగిరి, మే 25, (ప్రభాతవార్త)**
విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన పర్వతగిరి మండలంలోని వడ్లకొండ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చందసాని శ్రీనివాస్ అనే రైతు ఎద్దు పొలంలో మేతమేస్తూ ఉండగా ఫెయిల్ అయిన విద్యుత్ సర్వీసూ వైరు మీద పడి మృతిచెందినట్లు రైతు తెలిపారు. దుక్కిటెద్దు మృతితో రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ఎద్దు ధర రూ. 50వేలు ఉంటుందని ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని శ్రీనివాస్ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**బయ్యారం,మే25,(ప్రభాతవార్త)**
మండలంలోని కొత్తపేట గ్రామంలో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు శనివారం ఉదయం మహబూబాబాద్ డిఎస్పి తిరుపతిరావు ఆదేశానుసారం బయ్యారం ఎస్సై మౌలానా సిబ్బందితో కలిసి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పేకాట ఆడుతున్న 9మందితో పాటు వారి వద్ద నుండి రూ.40850 నగదు, 5సెల్‌ఫోన్‌లు స్వాదీనం చేసుకొని వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**భూపాలపల్లి రూరల్, మే 25, (ప్రభాతవార్త)**
భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ కమలాపూర్ మధ్య అడవిలో ఒక మగ గుర్తు తెలియని మృతదేహం శనివారం లభ్యమైంది. భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..ఆ మృతదేహం 30నుండి 35సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక మగ వ్యక్తిదన్నారు. మృతదేహానికి బ్లూ కలర్ షర్ట్, బ్లాక్ కలర్ ప్యాంట్, రేబాన్ గ్లాస్ నడుముకు బెల్టు, వైట్ కలర్ విమల్ కంపెనీ బనియన్, 80సెంటీమీటర్స్ కలిగి ఉంటా రన్నారు. ఎవరైనా గుర్తు పట్టినచో 8712658110, 9849199774 నంబర్లకు సంప్రదించి తెలియజేయాలని సిఐ కోరారు.

## గానుగుపహాడ్ గ్రామంలో బాలుడి ఆత్మహత్య

**జనగామ టౌన్, మే 25 (ప్రభాతవార్త) :**
క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడడం రోజురోజుకు పరిపాటిగా మారిపోతుంది. గతంలో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలతో పెద్దలు మానసిక వేదనతో ఆత్మహత్యలకు పాల్పడేవారు ఉండగా ప్రస్తుతం అభం శుభం తెలియని వయసులో కూడా చిన్నారులు ఆత్మహత్యకు పాల్పడుతున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. ఈక్రమంలోనే జనగామ మండలం గానుగుపహాడ్ గ్రామంలో 11సంవత్సరాల వయసుగల బాలుడు బండిరాజుల సంపత్ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నెలకొంది. జనగామ ఎస్ఐ సృజన్ తెలిపిన వివరాల మేరకు.. బండిరాజుల ఆంజనేయులు-అనిత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారని, అందులో పెద్దవాడైన సంపత్(11) నాల్గవ తరగతి చదివే బాలుడు శనివారం సాయంత్రం గానుగుపహాడ్ గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## సాంస్కృతిక రంగంలో మేలు కొలుపు... మేలి మలుపు ఇప్టా



**గోదావరిఖని, ప్రభాతవార్త.**
సాంస్కృతిక రంగంలో మేలు కొలుపు, మేలి మలుపు ఇప్టా అని, కళ కళ కోసం కాదు ప్రజల కోసమని ఇప్టా నాయకులు కె.స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజు అన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 81వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రజా నాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముల రాజమౌళి పతాకావిష్కరణ చేసిన అనంతరం వారు మాట్లాడారు. ముంబాయి నగరంలో 1943 మే 25న ఆవిర్భవించిందని, అప్పటి నుంచి నేటి వరకు దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై కళా రూపాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాటాలకు సంసిద్ధం చేయడం జరిగిందని వారు తెలిపారు. ప్రజా నాట్యం మండలి నగర కార్యదర్శి ఎజ్జ రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నాయకులు తాళ్ళపల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, సూర్య, ఓదెమ్మ, పడాల కనకరాజు, కళాకారులు సంబోధు కొంరయ్య, నూకల మొండయ్య, జూల మోహన్, ఆసాల రమ తదితరులున్నారు.

## కన్నకొడుకుని హతమార్చిన కసాయి తండ్రి

### మర్డర్ కేసులో నిందితుడు అరెస్ట్..

### -ఆరు నెలల క్రితం జరిగిన హత్య కేసును చేధించిన పోలీసులు

**రేగొండ, మే 25, (ప్రభాతవార్త)**
వ్యాపారం దివాలా తీయడానికి కారణం కన్నకొడుకేనని, చెప్పిన మాట కొడుకు వినడం లేదని కన్న తండ్రి కసాయిగా మారి కొడుకును హతమార్చిన ఘటనను పోలీసులు చేధించి నిందితున్ని అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో చిట్యాల సిఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై ఎన్.రవికుమార్‌లు విలేకరుల సమావేశం నిర్వహించి హత్య వివరాలను వెల్లడించారు. రేగొండ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి కుమారుడు సాగు గణేష్ గత ఏడాది నవంబర్ నెలలో అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు అప్పటి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం వివరాలలో అనుమానం రావడంతో విచారణ చేపట్టగా హత్య విషయం వెల్లడైనట్లు సిఐ మల్లేష్ యాదవ్ తెలిపారు. విచారణ చేపట్టగా మృతుడి తండ్రి హత్య చేసినట్లు నిర్ధారణ కావడంతో నిందితున్ని అరెస్ట చేసినట్లు సిఐ తెలిపారు. వివరాల్లోకి వెలితే..నారాయణపురం గ్రామానికి చెందిన పెరుగు లింగమూర్తి రేగొండ, పరకాల,టేకుమట్ల మండలకేంద్రాలలో సూపర్‌మార్కెట్ వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. లింగమూర్తికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కాగా చిన్న కుమారుడు సాయి గణేష్(23)చదువులో రాణించకపోవడంతో పరకాలలోని సూపర్ మార్కెట్‌ను అప్పగించాడు. సూపర్ మార్కెట్ వ్యాపారం దివాలా తీయడానికి కారణం కొడుకేనని భావించిన లింగమూర్తి చెప్పిన మాట వినడం లేదని ఎలాగైనా అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం సాయి గణేష్‌ను హతమార్చాడని చిట్యాల సిఐ తెలిపారు.



# ఓబీసీ హక్కుల కోసం పశ్చిమ బెంగాల్ తరహాలో పోరాటం తప్పదు

## ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడిచర్ల రాజు

చిగురుమామిడి, ప్రభాతవార్త

ఓబీసీ రిజర్వేషన్‌లో కోత పెడుతూ అట్టి రిజర్వేషన్లను మైనార్టీలకు కేటాయించడం మూలంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఓబీసీలు ఐక్యతతో పోరాడి కోర్టులో కేసు గెలవడం ద్వారా కలకత్తా హైకోర్టు గతంలో ఇచ్చిన ధృవీకరణ పత్రాలను రద్దు పరచాలని శుక్రవారం రోజున ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ చిగురుమామిడి మండలం ఓబీసీ మోర్చ అధ్యక్షులు గార్దాసు సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో సుందరగిరి గ్రామంలోని ఓబీసీల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే విగ్రహానికి ఈ సందర్భంగా శనివారం రోజున పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడిచర్ల రాజు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఓబీసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాట ఫలితం మూలంగా హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఓబీసీలకు ఉండవల్సిన రిజర్వేషన్ ప్యూం లాగే ఉండాలని, ఓబీసీలకు రిజర్వేషన్‌లో కోత పెట్టి మైనార్టీలకు కేటాయించడం సబబు కాదని హైకోర్టు స్పష్టం చేయడం ఓబీసీలకు ఐక్యత ద్వారా సాధ్యం అయిందని, తెలంగాణ రాష్ట్రంలో కూడా పశ్చిమ బెంగాల్ తరహాలో ఓబీసీ కోటాలో కోత పెడుతూ మైనార్టీలకు రిజర్వేషన్ అమలు చేయాలని ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. కాబట్టి పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఓబీసీలు చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా ఓబీసీల హక్కుల కోసం ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కంది శంకర్, ఓబీసీ జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య, మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, నాయకులు తులాయిల వెంకటేశ్వర్లు, జంగ శ్రీనివాస్‌రెడ్డి, నడిగొట్టు కిరణ్, శేఖర్, సంపత్, రమేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# 10 జీపీఏ సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థికి కలెక్టర్ అభినందనలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థి దాసరి సిరివైష్ణవ్య మండల వ్యాప్తంగా పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లో వెంకట్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా విద్యార్థిని అభినందించి గోల్డ్ మెడల్‌తో సత్కరించి విద్యా పురస్కార్ ప్రధానం చేశారు. పెద్దపల్లి అసిస్టెంట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ గారు కూడా విద్యార్థికి మూడువేల రూపాయల నగదుతో బాటుగా ప్రశంసా పత్రాన్ని కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, సివిల్ ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన, మోడల్ స్కూల్ అధ్యాపకులు ఒడ్నాల సుమన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు వెంకట్ ఫౌండేషన్ వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.




# చొప్పదండి వార్త



## రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్, ఆర్నకొండ, రుక్మాపూర్, చొప్పదండి, వెదురుగట్ట గ్రామాలలో విత్తనాల కొనుగోలు విషయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు లూజుగా ఉన్న సంచులతో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని తెలిపారు. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రశీదు పొందాలని అన్నారు. విత్తన ప్యాకెట్‌ను, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ, పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో డీలర్ షాపుల తనిఖీ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలోడీలర్ షాపులలో విత్తనాలు, పురుగు మందులు తనికి నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్స్, స్టాక్ బోర్డు, లైసెన్స్ లను తనికి చేశారు. డీలర్స్ రైతు వారిగా సెల్ రిజిష్టర్‌లో రైతులకు అమ్మే స్టాకు వివరాలు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. వంశీకృష్ణ, హెడ్ కానిస్టెబుల్ టి. రవికుమార్ పాల్గొన్నారు.

## రైతులకు విత్తన కొనుగోలుపై అవగాహన

తిమ్మాపూర్,ప్రభాతవార్త:

మండలంలోని మక్తపల్లి గ్రామంలో రైతులకు విత్తన కొనుగోలుపై శనివారం వ్యవసాయ విస్తరణ అధికారి స్వామి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలకు సంబంధించిన రశీదు తీసుకోవాలని,లైసెన్స్ కలిగి ఉన్న విత్తన దుకాణంలో మాత్రమే విత్తనాలు తీసుకోసుకోవాలని,తీసుకున్న బిల్‌పై విత్తన కంపెనీ పేరు,విత్తనం రకం,బ్యాచ్‌నంబర్,లాటన నంబర్,విత్తన ప్యాకెట్ తయారైన తేది,కాలం ముగింపు తేది సూచుకొని తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణీత్,పంచాయతీ కార్యదర్శి వనిత,రైతులు పాల్గొన్నారు.

## విత్తన కొనుగోలు పై రైతులకు అవగాహన



**ఓదెల, ప్రభాత వార్త:** వానాకాలం పంటల సాగులో విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని పోత్కపల్లి ఏఈవో వి. కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం ఓదెల మండలం జీలకుంట గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విత్తనాల కొనుగోలు చేసే ముందు ఖచ్చితంగా బిల్లులు తీసుకోవాలని, పంట కాలం పూర్తి అయ్యే వరకు అట్టి బిల్లులను భద్రపరుచుకోవాలని తెలిపారు. విత్తన బస్తాలపై ఉన్న కనీస ధర కన్న ఎక్కువ పెట్టి కొనరాదని, ఎక్కడైనా తక్కువ ధరలకు వస్తున్నాయని తీసుకుంటే పంట దిగుబడి సమయంలో నకిలీవని తేలితే చాలా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నవారిని వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలియపరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మండలంలోని గాని, గ్రామాల్లో గాని విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు అధీకృత లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ వద్దనే కొనుగోలు చేసి నగదు రశీదు, విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నంబర్ తో ఉత్పత్తి తేదీ, ముగింపు కాలం చూసుకోని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:



రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హుజురాబాద్ మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీల్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని రాంపూర్ గ్రామ రైతులతో సమావేశమై మాట్లాడుతూ... రైతులు విత్తనాల సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. విత్తనాల కొనుగోలు చేసే ముందు ఖచ్చితంగా బిల్లులు తీసుకోవాలని, పంట కాలం పూర్తి అయ్యే వరకు అట్టి బిల్లులను భద్రపరుచుకోవాలని తెలిపారు. విత్తన బస్తాలపై ఉన్న కనీస ధర కన్న ఎక్కువ పెట్టి కొనరాదని, ఎక్కడైనా తక్కువ ధరలకు వస్తున్నాయని తీసుకుంటే పంట దిగుబడి సమయంలో నకిలీవని తేలితే చాలా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాలు అమ్ముతున్నవారిని వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలియపరిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. వానాకాలంలో లో లోతు దుక్కులు చేసుకోవాలని, వ్యవసాయశాఖలో అమలుపరిచే సంక్షేమ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పొద్దుటూరి సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జయేందర్, కారోబార్ రామస్వామి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో మండల పూజ

పాలకుర్తి, ప్రభాత వార్త:



మండలంలోని కన్నాల, శాలపల్లి లో శనివారం ఆంజనేయ స్వామి ఆలయంలో మండల పూజ నిర్వహించారు. ఆలయం నిర్మించి 41 రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయ కమిటి మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామస్తులతో పాటు సమీప గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి ఆలయ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు

చందుర్తి, ప్రభాతవార్త.

నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలంటని, గ్రామాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలను విక్రయిస్తే సమాచారం అందించాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఫర్టిలైజర్ యాజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విత్తన డీలర్లు ప్రభుత్వ ఆమోదం ఉన్న విత్తనాలు మాత్రమే విక్రయించాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలని అన్నారు. నకిలీ విత్తనాల వల్ల పంట దిగుబడి తగ్గి రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే సమాచారం ఇవ్వాలని అన్నారు. మండల వ్యవసాయాధికారి దుర్గారాజు మాట్లాడుతూ ఫర్టిలైజర్ యాజమానులు దుకాణంలో తప్పకుండా విత్తనాల బోర్డును ఏర్పాటు చేసి ధరల పట్టికను ఏర్పాటుచేయాలని అన్నారు. గ్రామాల్లో లేబుల్ లేని విత్తనాలు విక్రయించినట్లయితే అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, చందుర్తి, రుద్రంగి మండలాల ఫర్టిలైజర్ యాజమానులు పాల్గొన్నారు.



## చందుర్తి మండలంలో గాలివాన బీభత్సం





చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో శనివారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయ్యింది. జోగాపూర్ గ్రామంలో వరి ధాన్యం బస్తాలపై ఉన్న కవర్లు గాలికి లేచిపోయాయి. బండపల్లి గ్రామంలో గాలివానకు ఇంటి రేకులు లేచిపోయాయి. జోగాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ప్రధాన రోడ్డుపై చెట్లు విరిగి పడటంతో రాకపోకలకు ఇబ్బంది కలిగించింది. సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు రోడ్లపైన చెట్లను తొలగించారు. మూడపల్లి గ్రామంలోకూడా గాలివానకు చెట్లు రోడ్లపైన పడ్డాయి. గాలివాన బీభత్సంతో రైతులకు నష్టం వాటిల్లింది.

## బిఆర్ఎస్ సీనియర్ నేతల పరామర్శ



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణం బాలానగర్ మాజీ ఎంపిటిసి తుమ్మల లూర్దు రెడ్డి తల్లి తుమ్మ అన్నమ్మ ఇటీవల మరణించింది. కాగా శనివారం మాజీ ఎంపిటిసి తుమ్మల లూర్దు రెడ్డి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాయపు రెడ్డి శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో బాలస్వామి రెడ్డి, భరత్ రెడ్డి, గుడిసె దేవరాజు, విజయ్ యాదవ్, అజీమొద్దిన్ తదితరులున్నారు.

## గోవిందరావుపేట లో ఎమ్మెల్సీ ఎన్నికల విస్తృత ప్రచారం

మండల పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

రాకేశ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా మూకుమ్మడి ప్రచారం

పట్టభద్రులకు అవగాహన కల్పించి, మోటివేట్ చేస్తున్న

ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి ని గెలిపించుకుంటాం

బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు

ములుగు, మే 25, ప్రభాతవార్త

: ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహ నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, జిల్లా ఇంచార్జీ, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, గ్రంథాలయ కమిటీ మాజీ అధ్యక్షుడు పోరిక గోవింద నాయక్ లు స్థానిక నేతలతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి ఉన్నత విద్యావంతుడు ఏనుగు రాకేశ్ రెడ్డి నిజమైన ప్రజా సేవకుడని ఆయనకు పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల కాలంలో తప్పుడు హామీలతో గద్దెనెక్కి వాటిని నెరవేర్చడంలో విఫలమయ్యారని తెలిపారు. ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విజ్ఞుడైన ప్రతి పట్టభద్రుడు ఉన్నత విద్యావేత్త, సామాజిక సేవకుడు ఏనుగు రాకేశ్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొల్లం శివ, ఫక్రుద్దీన్, మాజీ సర్పంచ్ దేవ నాయక్, మాజీ ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంత రావు, వాగా నాయక్, మోహన్ రాథోడ్, సూరినేని రవీందర్, రుద్రబోయిన మల్లేష్ గౌడ్, ఈర్ల అజయ్, మాదాసు గురునాథ్, సమవరపు గాంధీ, ఇంద్రారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలో విద్యావంతులకే పట్టం కట్టాలి

బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

రాకేశ్‌రెడ్డి గెలుపుకై పట్టభద్రులు కృషి చేయాలి

ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించుకోవాలి

బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు డా. అమర్ సింగ్



ములుగు, మే 24, ప్రభాతవార్త : ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడని అతని గెలుపుకై ప్రతి ఒక్క పట్టభద్రుడు కృషి చేయాలని ములుగు మండలంలోని కాశిందేవి పేట గ్రామ కమిటీ అధ్యక్షులు డా. అమర్ సింగ్ అన్నారు. ములుగు మండలంలోని పలు గ్రామాలలో ఆయన గత వారం రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తాను ఒక డాక్టరేట్ ఉన్నత విద్యావంతుడైనందున రాకేశ్ రెడ్డి గురించి పూర్తి అవగాహన ఉన్నందున బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పట్టభద్రులు ఆయన గెలుపుకు పాటుపడాలని తెలిపారు. ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డిని ఎలాగైన గెలిపించాలనే తపనతో రేయనక పగలనక పట్టభద్రులను కలుస్తూ రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా పట్ట భద్రులను కలుస్తూ బారాసా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని కోరారు. ఉన్నత విద్యావంతుడు, ప్రధానంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో దేశాల్లో ఉద్యోగాలు చేసి ప్రజా సేవకే తన జీవితం అంకితమని రాజకీయ రంగప్రవేశం చేశారని అమర్ సింగ్ అన్నారు. రాకేష్ అన్న గెలుపు విద్యావంతుల జీవితాల్లో వెలుగులు నింపుతాయని, ప్రశ్నించే గొంతుక మన రాకేశన్న అని ఆయన పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకొని మన తరపున ప్రభుత్వంపై సమస్యల గురించి ప్రశ్నించి పరిష్కారం చేసేలా చూడాలని ఆయన తెలిపారు. ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించడంలో ఉద్దండుడు, ప్రజా సేవలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని అన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు రాకేశ్ రెడ్డికి వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# వేములవాడ వార్త

## గురుకుల పాఠశాలకు విద్యార్థుల ఎంపిక



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, గొల్లవాడ పాఠశాల విద్యార్థులు బత్తుల నందిని, పాటి శ్రీ నిత్య రెండవ విడతలో ఐదవ తరగతిలో గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ శనివారం తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధన ద్వారా నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఉపకార వేతనాలు, పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, అల్పాహారంగా పౌష్టికాహార తాటి బెల్లంతో కూడిన రాగి జావా అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మొదటి విడతలో ఏడుగురు విద్యార్థులు, రెండవ విడతలో ఇద్దరు విద్యార్థులు మొత్తం 9 మంది విద్యార్థులకు గురుకులంలో సీటు సాధించడం పట్ల స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రానికి చెందిన పిట్టల మంజుల ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా, విషయం తెలుసుకున్న మల్యాల గ్రామానికి చెందిన పొలాస అంజయ్య, చందుర్తి గ్రామానికి చెందిన కైరా సాగర్ గౌడ్ శనివారం రూపాయలు ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎండి.అజీం, పులి నారాయణ, మధు తదితరులున్నారు.

## తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు మద్దతు

జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :

ప్రశ్నించే గొంతు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు తెలుపుతున్నారని జనగామ జిల్లా మున్నూరుకాపు సంఘం తెలిపారు. శనివారం మున్నూరుకాపు సంఘం నాయకులు జిల్లాకేంద్రంలోని వారి నివాసంలో నిర్వహించిన సమావేశంలో జనగామ జిల్లా మాజీ అధ్యక్షులు తోట సత్యం, పట్టణ అధ్యక్షులు నల్లగొండ మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు జనగామ జిల్లా మున్నూరుకాపు గ్రాడ్యుయేట్ ఓటర్లు మద్దతు తెలుపుతున్నట్లు నిర్ణయించినట్లు సమావేశం ద్వారా తెలియచేయడం జరిగిందన్నారు. సమావేశంలో కందుల చంద్రమౌళి, రాయిని రవీందర్, బ్రుంగిభాస్కర్,శ్రవణ్‌బాబు, నాయిని సంతోష్, తోటకూర శ్రీను, ఆకుల రమేష్, ఆకుల లక్ష్మయ్య, కదారి వెంకన్న,ఎం.ఉపేందర్, గాదె ప్రకాష్, మోహన్ పాల్గొన్నారు.

# కోరగుట్ట లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలు



నెల్లికుదురు, మే 25, ప్రభాతవార్త

మండలంలోని నర్సింహులగూడెం గ్రామం శివారు కోరగుట్టపై స్వయంభుగా వెలిసిన లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలను గత రెండు రోజులుగా నిర్వహిసున్నాని,నేడు గుట్టచుట్టు బండ్లు తిరుగుడు పండుగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దినేని ఐలయ్య తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ.... లక్ష్మినర్సింహాస్వామి ఉత్సవాలను ప్రతి సంవత్సరం మూడు రోజులు నిర్వహిస్తారని,ఈ సంవత్సరం శుక్రవారం రోజున స్వామివారికి తోరణ మహోత్సవం,శనివారం స్వామివారి కళ్యాణ కార్యక్రమంతోపాటు నేడు స్వామివారు గుట్టపై వెలిసినందున గుట్టచుట్ల వాహనాలు, ఎడ్లబండ్ల ప్రధక్షణ వంటి కార్యక్రమాలతో అంగరంభవైభోవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగ స్వామి కళ్యాణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని గ్రామానికి చెందిన కీ.శే కొండ్లె నర్సయ్య జ్ఞాపకార్ధం కుటుంబ సభ్యులు దాదాపు 1వేయ్యి మంది భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శఠగోపం లక్ష్మినర్సింహాచార్యులు, రాయాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి



చిన్నగూడూరు,మే 25,ప్రభాతవార్త

ఈ నెల 27న జరిగే వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ మండలపార్టీ నాయకులు కోరారు. శనివారం తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం నిరుద్యోగులకు అండగా ఉండే మల్లన్నకు ఓటు వేసే చట్ట సభల్లో నిరుద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు బత్తెం రమేష్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు గంగరబోయిన శ్రీను, గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు గంగాధరి ఉప్పలయ్య, జనసమితి గ్రామపార్టీ అధ్యక్షుడు గాడిపెల్లి అనిల్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

తొర్రూరు,మే 25,ప్రభాతవార్త

వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్ధం వీరారెడ్డి కోరారు.ఆదేశాల మేరకు శనివారం మండంలోని అమ్మాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు పట్టభద్రుల ఇంటికెళ్ళి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా ముద్ధం వీరారెడ్డి మాట్లాడుతూ పట్టభద్రులు,నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డిని శాసన మండలికి పంపించాలని అన్నారు.పుట్టిన ఓరుగల్లు రుణం తీర్చుకోవడానికి విదేశాలలో లక్షల జీతాన్ని వదులుకొని వచ్చిన వ్యక్తి అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మి పట్టభద్రులు మోసపోవద్దని సూచించారు.ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఉప ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మోజార్టీతో గెలిపించాలని



పిలుపునిచ్చారు.ఈ కార్య క్రమంలో యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేశ్,నాయకులు యాసారపు వెంకటేశ్వర్లు, మార్క శ్రీనివాస్ గౌడ్,బొమ్మెర బాషా,జనగాం యాకయ్య, ఏనుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా రాకేష్‌రెడ్డిని గెలిపించండి



ఇనుగుర్తి, మే 25, ప్రభాతవార్త

ఖమ్మం..వరంగల్..నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా బిఅర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ ఎనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని మండలంలోని చిన్ననాగారం గ్రామంలో పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్,జిల్లా నాయకులు భూక్య బాలాజీ నాయక్,బైరు కోంరయ్య,వోడపల్లి కొండయ్య,బైరు భద్రయ్య,బొబ్బల ముత్తయ్య,నిడిగంటి యాదగిరి,సారయ్య,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు



**పరీక్షలకు 47మంది విద్యార్థుల గైర్హాజరు**

**డీఐఈవో ఆంజనేయరాజు**

జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయసంవత్సరం అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు రెండవరోజైన శనివారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు మొత్తం 47మంది విద్యార్థిని విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఐఈవో ఆంజనేయరాజు తెలిపారు. ఈసందర్భంగా డీఐఈవో మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కాగా, శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 278మంది హాజరు కావాల్సి ఉండగా 25మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 253మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు హాజరు కావాల్సిన మొత్తం విద్యార్థులు 116మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 14మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 102మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 105మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కాగా 97మంది హాజరయ్యారు. అలాగే ఒకేషనల్ పరీక్షలకు మొత్తం విద్యార్థులు 37మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 37మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. శనివారం ఉదయం జరిగిన ప్రథమ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 394మంది విద్యార్థులకు గాను 39మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 355మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు విద్యార్థుల సంఖ్య 142మంది విద్యార్థులకు గాను 8మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 134మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు డీఐఈఓ తెలియచేశారు. పరీక్షలకు ముందుగా జిల్లాలోని జనగామ పోలీస్‌స్టేషన్‌లో చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులకు డీఐఈవో కె.ఆంజనేయరాజు తగుసూచనలు, సలహాలు అందచేశారు.

## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసినట్లు జనగామ జిల్లా బీఆర్ఎస్ నాయకులు, ప్రముఖ వానయపారవేత్త బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. శనివారం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలోని ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కేసీఆర్‌ను కుటుంబ సభ్యులతో కలిసి కలవడం ఆనందంగా ఉందని తెలియచేశారు.



## గోపరాజుపల్లిలో పోలీసు కళాజాత

జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :

యువత గుట్కా, గంజాయి డ్రగ్స్ వలన వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ ఎల్. రఘుపతిరెడ్డి సూచించారు. జనగామ మండలం గోపిరాజుపల్లి గ్రామంలో వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్ ఝా ఆదేశాల మేరకు జాగృతి పోలీసు కళాబృందం శనివారం రాత్రి యువతీ, యువకులు, గ్రామస్తులకు చదువు, రోడ్డుప్రమాదాలు, డయల్100, బాల్య వివాహాలు, బాలకార్మికులు, సీసీకెమెరాలు, గుట్కా,గంజాయి, డ్రగ్స్, 1930 సైబర్ టోల్‌నంబర్ తదితర విషయాలపై పాటలు, నాటిక ద్వారా అవగా హన కల్పించారు. ఈసందర్భంగా సీఐ ఎల్.రఘుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత చదువుపట్ల మక్కువ చూపించి అభివృద్ధికి బాటలు వేయాలని, గుట్కా, గంజాయి, డ్రగ్స్ వల్ల వారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో సీసీకెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామంలో



గుర్తుతెలియని వారిపట్ల జాగ్రత్తగా ఉండవచ్చని దొంగతనాలను అరికట్టవచ్చని గ్రామస్తులకు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ సృజన్, పోలీస్ కానిస్టేబుల్, కళాబృందం ఇన్‌చార్జి ఉమెన్ ఏఎస్ఐ నాగమణి, సభ్యులు హెడ కానిస్టేబుల్ విలియమ్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ రత్నయ్య, హోంగార్డులు శ్రీనివాస్, విక్రమ్‌రాజు, చిరంజీవితోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెరపై మెరిసిన హుజురాబాద్ యువ తేజం " సార్త్విక్ "

-- సార్త్విక్ షార్ట్ ఫిలిం కు అమెరికాలో అవార్డులు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:




అమెరికాలో నివసిస్తున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన సార్త్విక్ బొల్లు అంతర్జాతీయ వెండి తెరపై రాణించారు. సార్త్విక్ తెరకెక్కించిన షార్ట్ ఫిలిం " ది రోడ్ నాట్ టేకెన్ " అంతర్జాతీయ సిని వేదిక పై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హుజురాబాద్ పట్టణానికి చెందిన బొల్లు రాజేందర్ వరూధిని (మహిజ మెడికల్) దంపతుల కుమారుడైన సార్త్విక్ బొల్లు ప్రాథమిక విద్యాభ్యాసం హుజురాబాద్ లోని వివేకవర్ధని పాఠశాలలో, ఉన్నత విద్య హన్మకొండలోని తేజస్వి పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్ లోని నారాయణ విద్యాసంస్థలో పూర్తి చేశారు. ఇంజనీరింగ్ హైదరాబాద్ లోని సెయింట్ మార్టిన్ కళాశాలలో, అమెరికా లోని హుస్టన్ యూనివర్సిటీలో ఎమ్మెస్ 2017 లో పూర్తి చేశారు. అనంతరం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా ఉద్యోగ బాధ్యతలు చూసుకుంటూనే తక్కువ నిడివి గల చిత్రాలు తీసే ప్రయత్నం చేస్తున్నాడు. సార్త్విక్ మాట్లాడుతూ... చిన్నప్పటి నుండే సినిమాల పై ఆసక్తి కలిగి ఉండడంతో పిజి పూర్తయిన తర్వాత విభిన్న భాషాల, దేశాల సినిమాలు, డాక్యుమెంటరీలు చూడడంతో పాటు పేరొందిన రచయితల బుక్స్ చదివే అలవాటు ఉందన్నారు. ఇందులో భాగంగానే అమెరికాకు చెందిన కవి రాబర్ట్ ఫ్రాస్ట్ రాసిన ది రోడ్ నాట్ టేకెన్ కవితలోని సారాంశాన్ని దీంతో పాటు జర్మన్ నావెలిస్ట్ ఫ్రాంజ్ కాఫ్కా రాసిన మెటమార్ఫోసిస్ నవలలోని విషాదభరితమైన స్టోరీ ఆధారంగా తానే ఒక కథ రాసుకోని షార్ట్ ఫిలింగా తీసేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. అమెరికాలో ప్రముఖ సంస్థ ఇండిమీమ్ ఈ షార్ట్ ఫిలింకు ఆర్డియన్స్ ఛాయిస్ అవార్డు అందజేసిందన్నారు. కాగా ఈ షార్ట్ ఫిలింకు పలు దేశాల్లోని అవార్డులు అందజేసే ప్రముఖ సంస్థలకు పంపించగా వారి ప్రశంసలు అందుకుంది.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ జోగు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఓదెల గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ముగింపు రోజు జోగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పచిమట్ల శ్రీనివాస్ గౌడ్, రేణుక ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ ఐలి స్వామి గౌడ్ లు మాట్లాడుతూ.. రేణుక ఎల్లమ్మ తల్లి జోగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని, అదే విధంగా ఆదివారం ఉదయం పోచమ్మ బోనాలు, సోమవారం పుట్టదని, ఘట్టం కూడా కార్యక్రమం జరుగునని, మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలు, దిష్టికుంభం జరుగుతుందని, అదే విధంగా మూడు రోజులు రేణుక ఎల్లమ్మ గుడి ప్రాంగణంలో ఎల్లమ్మ ఒగ్గు కథ చెప్పడం జరుగుతుందని, ఈ సందర్భంగా గౌడ కులస్థులు వేరే కుల సంఘం నాయకులు రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాన్ని ఘనంగా విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, గౌడ సంఘం కమిటి సభ్యులు వొల్లాల శంకరయ్య, మార్క సదానందం, మాచర్ల కొమురయ్య, మార్క సతీష్ గౌడ్, బండారి కుమార్, శ్రీపతి శ్రీనివాస్, చింతల పరుశరాం, బూసారపు కనుకయ్య, గౌడ సంఘం సభ్యులు, వివిధ కుల సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:** బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీజేపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల సైదులు, డొంకెన రాజు గౌడ్, కందుకూరి వేణు, ఆకుల భాస్కర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు నియంత్రణ చట్టం తేవాలి: ఎస్ఎఫ్ఐ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్ల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో భాగంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులో నియంత్రణ కోసం చట్టం చేయాలని, చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తీర్మానం చేశామని అన్నారు. పర్మిషన్ లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిని మూసివేయాలని, విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థల్లో పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, జిఎంపిఎస్



జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా ఇన్చార్జి భాస్కర్ నాయక్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్ యాదవ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కనువిప్పు కలిగేలా తీర్పు ఇవ్వాలి

కోదాడ ప్రభాతవార్త:



మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుందని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామ్‌చందర్ రావు అన్నారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా బీజేపీ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కోదాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చలేక పోయిందన్నారు. గత 10 ఏళ్లుగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని, అలాగే దేశవ్యాప్తంగా 400 పైగా స్థానాలు గెలిచి ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ధీమా వ్యక్తం చేశారు. నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నిబద్ధగల నాయకుడు శాసనమండలిలో పోరాడే సత్తా ఉన్న గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకురాలు నూనె సులోచన, కవితా రెడ్డి, ఒరుగంటి కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీపరుడైన ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి: కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం ఉమ్మడి నల్లగొండ వరంగల్ కమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు. పల్ల రాజేశ్వర్ రెడ్డి ఎందుకు రాజీనామా చేశారు ఈ ఉప ఎన్నిక బలవంతంగా విద్యావంతులపై ఎందుకు రుద్దడం జరిగిందో తెలియజేయాలి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ప్రలోభాలకు పట్టభద్రులు ఆకర్షితులు కావద్దని ఆయన అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు బీజేపీకి అసలు పోటీయే కాదని అన్నారు. పార్టీలు మారే అవకాశ వాద రాజకీయాలు చేసే కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు పట్టభద్రులు ఓటు



వేయరని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వుట్కూరి అశోక్, భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, భువనగిరి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, జిల్లా అధికార ప్రతినిధి ఆకుతోట రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్ పరిశీలించిన అధికారులు

మునగాల ప్రభాతవార్త:




మునగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోలింగ్ స్టేషన్‌లను తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జడ్పిహెచ్ఎస్‌లో 484, 485 రెండు బూతుల్లో పోలింగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మునగాల మండలంలో ఎమ్మెల్సీ ఓటర్లు 2028 ఉన్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 2028లలో పురుషులు 1402 మహిళలు 626 ఉన్నారన్నారు. ఈనెల 27న జరిగే ఎన్నికల్లో పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట ఆర్ఐ రాధారెడ్డి, కార్యదర్శి ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో శనివారం రఘునాథపురం, చల్లూరు, రేణిగుంట, బొందుగుల గ్రామాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతూ ప్రచారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల పట్టభద్రులను కలిశారు. ఈ కార్యక్రమంలో మహిలా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమత, రాష్ట్ర కోశాధికారి రీతు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి చంద్ర, రాష్ట్ర నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుజరామచంద్రన్, బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులు జగిత్యాలలో తయారీ





- ఎస్‌జిహెచ్ మహిళలకు ఉపాధి - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాల ద్వారా ఎస్‌జిహెచ్ మహిళలు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.శనివారం రోజున విద్యానగర్,తీన్‌ఖని చౌరస్తాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాం లను కుట్టే బాద్యతను ఈ సంవత్సరం మహిళా సంఘ సభ్యులకు అప్పగించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.స్కూల్ ప్రారంభించే సమయానికి ముందుగానే,యూనిఫాంలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని,అవసరమైతే ఒక రోజులో రెండు షిఫ్ట్‌లు పని జరిగేలా సభ్యులను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఎస్‌జిహెచ్ మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏకరూప దుస్తులు కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.గ్రామీణ మండలాల యూనిఫాంల సంఖ్య 1,20,822 పట్టణ పరిధిలో గల యూనిఫాంల సంఖ్య 40,941 అని మొత్తం జిల్లాలో మొత్తం యూనిఫాంల సంఖ్య 1,61,763 అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్‌రావు,మెప్మా ఎఓ శ్రీనివాస్,డియంసి సునీత,టియంసి రజిత,సిఓ రాధ,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్



**జూలపల్లి,ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత తడిసిన ధాన్యమైన కొనుగోలు కేంద్రం దే బాధ్యత,ఈ మేరకు శనివారం రోజున,జూలపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పిఏసిఎస్ జూలపల్లి కొనుగోలు కేంద్రంను సందర్శించి రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. కాంట జోకిన తర్వాత తడిసిన ధాన్యమైన కొనుగోలు కేంద్రం దే బాధ్యత అని రైతులకు తెలిపారు. మేచర్ వచ్చేంతవరకు రైతుల ధాన్యం ఆరబోసుకోవాలని అదనపు కలెక్టర్ రైతులకు తెలిపారు.అలాగే పటిష్ట చర్యలు తీసుకుంటూ వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేపట్టి సకాలంలో చెల్లింపులు జరగాలని అదనపు తెలిపారు. రైతులు ప్రతి సెంటర్ నుండి సేకరించిన ధాన్యం బి గ్రేడ్‌లో వేస్తున్నారని మండల రైతులు అదనపు కలెక్టర్‌కు తెలిపారు. ఇలాంటి పొరపాట్లను సరిచేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతినిత్యం పర్యవేక్షిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను గతం కంటే వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. ధాన్యం అమ్మిన మూడు రోజులలోనే కచ్చితంగా రైతుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామని మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని రైతులకు కలెక్టర్ హామీ ఇచ్చారు.ఇలాంటి సంఘటనలు పునరావత్వం కాకుండా చూడాలని సెంటర్ ఇన్చార్జి కు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షం వల్ల ధాన్యం తడవకుండా టార్పలీన్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు ఏర్పాటు చేసి ధాన్యం క్లీనింగ్ చేయడం ద్వారా తాలు పేరుతో వచ్చే కోత సమస్యను పరిష్కరించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్,తహసీల్దార్ బషీరుద్దీన్,సెంటర్ ఇన్చార్జ్ సీఈవో సురేష్,నాయకులు కొప్పుల మహేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిఎంలతో సింగరేణి సిఅండ్ఎండి వీడియో కాన్ఫరెన్స్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె శ్రీనివాస్, జి.వెంకటేశ్వర రెడ్డితో కలిసి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపుపై అన్ని ఏరియాల జిఎంలతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్జీ 1 ఏరియాలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికలు, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించేందుకు చేపట్టాల్సిన ప్రణాళికల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ 1 ఏరియాలో నిర్దేశించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి పెంపునకు తీసుకోవాల్సిన ప్రణాళికల, ఓవర్ బర్డెన్ తరలింపు గురించి చర్చించారు. గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల గురించి దిశా నిర్దేశం చేశారు. నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి, ఉత్పాదకత, లక్ష్యాల గురించి విధి విధానాలను అధికారులకు వివరించారు. బొగ్గు రవాణా సమయంలో తీసుకోవాల్సిన క్వాలిటీ, రక్షణ చర్యలను వివరించారు. ఈ



వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్జీ 1 ఏరియా నుంచి జిఎం చింతల శ్రీనివాస్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య

**చందుర్తి, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ పంచాయతీ ఆస్తులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య అన్నారు. చందుర్తి మండలం మరిగడ్డ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డ్, కంపోస్ట్ షెడ్డు, నర్సరీ, క్రీడా ప్రాంగణం తదితర వాటిని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఆస్తులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. కాంపోస్ట్ షెడ్‌లో పొడి చెత్తను పరిశీలించి, ఎంత వరకు చెత్తను తయారు చేశారని, తద్వారా వచ్చిన ఆదాయాన్ని రిజిస్టర్‌లో పరిశీలించారు. నర్సరీని సందర్శించి, నర్సరీలో గల మొక్కల వివరాలు తెలుసుకున్నారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. మంచినీటి ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రదీప్, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులున్నారు.



# ఎరువుల షాప్‌లో ఆకస్మిక తనిఖీ

- రైతులు షాపు డీలర్ల వద్ద రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలి
- వ్యవసాయ శాఖ అధికారి అలివేణి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఎరువుల దుకాణాన్ని పెద్దపల్లి వ్యవసాయాధికారి అలివేణి శనివారంఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలోని ఎరువులు, క్రిమిసంహారక మందులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎఓ అలివేణి మాట్లాడుతూ ఎరువులు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేస్తున్నామని తెలిపారు. దుకాణం నిర్వహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు మెయింటెన్ చేయాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు తీసుకునే విధంగా సలహాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రైతులు ఆదీకృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలని సూచించారు. రైతు వేదికల వద్ద అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసి, ఎరువులు, విత్తనాలు వాడుకోవాలని అన్నారు. పచ్చి రొట్ట పంటలు సాగు చేసి, భూసారాన్ని పెంచుకొని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే షాప్ లైసెన్స్ రద్దు చేసి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ సందర్శన



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో గల ఎస్సీ స్టడీ సర్కిల్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ సందర్శించి, విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్శనలో జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నాగలేశ్వర్ తదితరులున్నారు.

## వైద్యసిబ్బందిపై వేటు..ఐదుగురికి సోకాజ్ నోటీసు

- మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ
- వైద్యసిబ్బందిపై డీఎంహెచ్ఓ ఆగ్రహం - వార్త కథనానికి స్పందన

**మానకొండూర్, ప్రభాతవార్త :** డంపింగ్ యార్డా..ప్రభుత్వ ఆసుపత్రియా.. ప్రభాతవార్త పత్రికలో వచ్చిన కథనానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత స్పందించి శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యసిబ్బంది ఐదుగురిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, సోకాజ్ నోటీసులు జారీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల ఆరోగ్య కేంద్రం శుభ్రంగా ఉంచవలసిన మీరు, విధులపట్ల నిర్లక్ష్యంగా, అపరిశుభ్రంగా ఉండడంతో వైద్యసిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తూ ఇద్దరు స్టాఫ్‌నర్సులు సహనాజ్‌బేగం, ఇంద్ర, ఫార్మ సిస్టర్ రసమ్మ, అటేండర్ సుజాత, కాంటిజెన్సీ రమ ఐదుగురికి సోకాజ్ నోటీసులు జారీ చేశారు. వైద్యసిబ్బంది విధులపట్ల నిర్లక్ష్యం పున:రావృత్తం అయితే ఉపేక్షించేది లేదని, సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు అలేఖ్య, సిహెచ్ఓ రాజునాయక్, వైద్యసిబ్బంది ఉన్నారు.

